www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

31 YEARS ANNIVERSARY

సంపుటి : 32 సంచిక : 64 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Tuesday, June, 23, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

## కోచింగ్ సెంటర్లో అగ్నిప్రమాదం.. 11 మంది మృతి-పలువుకి గాయాలు



### యూపీ రాజధాని లక్నోలో ఘటన

లక్నో: ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని అలీగంజ్ పరిధిలో ఉన్న పురనియా ప్రాంతంలో ఉన్న ఓ భవనంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 11 మంది మృతి చెందినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. ప్రమాద సమయంలో భవనంలో చిక్కుకు న్న బాధితుల్లో కొందరు ప్రాణభయంతో భవనం పైనుంచి దూకగా.. వారికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుల్ని ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. మంటల్లో చిక్కుకున్న బాధితుల్లో కొందరిని రక్షించగా.. వారికి కాలిన గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన భవనంలో కోచింగ్ సెంటర్ కమ్ గేమింగ్ జోన్ ఉండటంతో పదుల సంఖ్యలో విద్యార్థులు, ఉద్యోగులు చిక్కుకు న్నట్లు సమాచారం. ప్రస్తుతం ఘటనా ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతుండగా.. మృతుల సంఖ్య పెరిగే ఛాన్సున్నట్లు పోలీసులు చెబుతున్నారు. అగ్నిప్రమాదంలో ఏడుగురు మరణించడంపై సీఎం యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని పోలీస్ అధికారులు, ఫైర్ సిబ్బంది, స్థానిక ప్రభుత్వ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

## రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ భేటీ..!

### ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుపై కీలక ప్రతిపాదనలు...!



**న్యూఢిల్లీ,జూన్,22:** ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై ఆయన చర్చించారు. ముఖ్యంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం రక్షణ శాఖకు చెం దిన భూము లను బదిలీ చేసినందుకు కేంద్ర మంత్రికి సీఎం కృతజ్ఞ తలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు అభివృద్ధి అంశాన్ని కూడా ఈ సమావేశంలో ఆయన ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ, యుటి లిటీల బదిలీ తదితర అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అంది స్తుందని సీఎం హామీ ఇచ్చారు. దేశ రక్షణ, సమగ్రతకు సంబంధించిన అంశం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని కేంద్ర మంత్రికి తెలిపారు. ఆదిలాబాద్‌లో భారత వాయుసేనకు సంబంధించిన ఎయిర్ పోర్టును భారీ స్థాయిలో విస్తరించే ప్రణాళికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉందని సీఎం అన్నారు.


### బడంగ్‌పేట్ డెకరేషన్ గోదాంలో

## ఘోర ప్రమాదం

- పేలుడులో కార్మికుడు అనూప్ ప్రధాన్ మృతి - ఘటనా స్థలంలో క్లూస్ టీమ్ ఆధారాల సేకరణ - కెమికల్స్ నిల్వ, పేలుడు కారణాలపై పోలీసుల దర్యాప్తు



**హైదరాబాద్,జూన్,22:**
హైదరాబాద్ శివార్లలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర ప్రమాదం జరిగింది. బడంగ్‌పేట్‌లోని ఒక డెకరేషన్ గోదాంలో అకస్మా త్తుగా కెమికల్ బాక్స్ పేలడంతో ఓ కార్మికుడు అక్కడికక్కడే దుర్మరణం పాల య్యాడు. ఈ పేలుడు తీవ్రత ఎంత బలంగా ఉందంటే, సదరు కార్మికుడి శరీర భాగాలు ఘటనా స్థలంలో చెల్లాచెదు రుగా పడిపోయాయి. ఈ ఘోర ఘటన స్థానికంగా తీవ్రభయా ందోళ నలు రేకెత్తించింది. యూపీ(ఉత్తరప్రదేశ్) కి చెందిన అనూప్ ప్రధాన్ (35) గా పోలీసులు గుర్తించారు. బతుకుదెరు వుకోసం ఇటీవలనే కోల్‌కతా నుండి ఇక్కడికి వచ్చిన అనూప్, బడంగ్‌పేట్ లోని డెకరేషన్ గోదాంలో పనిలో చేరాడు. శనివారం గోదాంలో పని చేసుకుంటున్న సమయ ంలో అక్కడ ఉన్న ఒకకెమికల్ బాక్స్ ఒక్కసారిగా పేలిపోయింది.



### "తీవ్రమైన దాడి చేస్తాం"..
### చర్చల వేళ ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్..

**వాషింగ్టన్,జూన్,22:** స్విట్జర్లాండ్ వేదికగా అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు ఒక వైపు కొనసాగుతుంటే, మరోవైపు ట్రంప్ ఇరాన్‌కు తీవ్ర స్థాయిలో వార్నింగ్ ఇచ్చారు. లెబనాన్‌లో ఇరాన్ ప్రాక్సీ హిజ్బుల్లాను వెంటనే ఆపాలని, లేదంటే గత వారం చేసినట్లే, ఈ సారి మరింత తీవ్రంగా ఇరాన్‌ను దెబ్బతీస్తామని హెచ్చరించారు. చర్చలు విఫలమైతే ఇరాన్‌లో విధ్వంసం సృష్టిస్తామని, హార్ముజ్‌ను ఆధీనంలోకి తీసుకుంటా మని ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. ట్రూత్ సోషల్ మీడియాలో ఆయన ఈ పోస్ట్ చేశారు.

### ఆర్డీఎస్‌లో తెలంగాణ నీటి వాటాపై


## రాజీ లేదు: మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, జూన్ 22:**
తెలంగాణ హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్, తుంగభద్ర డ్యామ్‌పై చర్చించారు. ఈసందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాపై రాజీ ఉండదని తేల్చిచెప్పారు. ఆర్డీఎస్ ఆయకట్టు రైతుల ప్రయోజనాల ను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. తుంగ భద్ర జలాల వినియోగంపై తెలంగాణ హక్కులను బలంగా వినిపించాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. తుంగభద్ర నీటి పంపిణీ అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఎగువ రాష్ట్రాల చర్యల వల్ల తెలంగాణ




రైతులకు నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కృష్ణా పరివాహక ప్రాంత రైతుల సాగు అవసరాలకు ప్రాధాన్య ం ఇవ్వాలని ఆదేశించారు. ట్రిబ్యునల్, బోర్డులు, అంతర్రాష్ట్ర సమావేశాల్లో తెలంగాణ వాదనను బలంగా వినిపిస్తామని చెప్పారు. చట్టపరమైన, సాంకేతిక, పరిపాలనా అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ వాటా నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తేల్చిచెప్పారు. రైతుల సాగునీటి అవసరాల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదన్నారు.

### బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ రాజీనామా



**హైదరాబాద్,జూన్, 22:**
బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. సొంత లేబర్ పార్టీ నుంచే ఒత్తిడి పెరుగుతుండటంతో ప్రధాని పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా తన నిర్ణయాన్ని ప్రకటించారు. తదుపరి ప్రధానిని ఎన్నుకునే వరకు పదవిలో కొనసాగుతానని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే..గత మే నెలలో జరిగిన స్థానిక ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘోర పరాజయం పాలు కావడం, దేశంలో ఆర్థిక మందగమనం, పెరుగుతు న్న జీవన వ్యయం వంటి కారణాల వల్ల స్టార్మర్ నాయకత్వంపై పార్టీలోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సుమారు 100 మందికి పైగా లేబర్ పార్టీ ఎంపీలు ఆయనకు వ్యతిరేకంగా మారినట్లు తెలుస్తోంది.

## దేశంలోనే నంబర్ వన్‌గా తెలంగాణ టూరిజం శాఖ



**యాదాద్రి, జూన్ 22:**
చరిత్ర కలిగిన పురాతన భువనగిరి ఖిల్లాకు పూర్వవైభవం తీసుకొస్తామని టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. సోమవారం ఉదయం భువనగిరి ఖిల్లా పైకి రోప్ వే నిర్మించే స్థలాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఫోర్ట్ రిస్టోరేషన్ చేసి చరిత్ర తెలిపేలా మ్యూజియం ఏర్పాటు చేస్తామన్నారు. గంటకు మూడు వందల మంది ప్రయాణికులు ఖిల్లా పైకి వెళ్లేలా రోప్ వే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్ట , భువనగిరి ఖిల్లా,కొలనుపాక సోమేశ్వర ఆలయం, స్వర్ణగిరిలను కలుపుతూ టూరి జం సర్క్యూట్ ఏర్పాటు చేస్తామని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన టూరిజం శాఖను దేశంలో నంబర్ వన్‌గా గుర్తింపు తీసుకొస్తామని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగా ణలో చారిత్రక కట్టడాలు ఉన్నాయన్నారు. వాటిని ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేసి వందలాది మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. నెలకు రెండు రోజులైనా టూరిజానికి సమయం కేటాయిం చాలని తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పర్యాటక స్థలాలకు వెళ్తే ప్రజల ఆలోచనా విధానం మారుతుందని... అనేక మందికి ఉపాధి లభిస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.


## నేను కేసీఆర్ అంత మంచోణ్ని కాదు...

### వచ్చే ఐదేళ్లు సినిమా చూపిస్తా: కేటీఆర్



- ప్రత్యర్థులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన కేటీఆర్
- మా కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టేది లేదని స్పష్టీకరణ
- సప్తసముద్రాలు దాటినా వెతికి పట్టుకొస్తానని శపథం

**హైదరాబాద్,జూన్, 22:**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన రాజకీయ ప్రత్యర్థులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను తన తండ్రి కేసీఆర్ అంత మంచివాడిని కాదని, తమ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలోఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
ఈసందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. "వచ్చే ఐదేళ్లు ఏదీమర్చిపోము. మనల్ని ఇబ్బంది పెట్టినోడిని, మనపై కేసులు పెట్టినోడిని మర్చిపోం. అదే సమయంలో మనతో నిలబడిన వాళ్లను కూడా మర్చిపోం.
నేను కేసీఆర్ సారంత మంచోడినైతే కాదు. వచ్చే ఐదేళ్లు చిట్టినాయుడుకు, ఆయన బృందానికి సినిమా చూపెట్టే బాధ్యత నాది. పక్కా విడిచిపెట్టను" అని అన్నారు.



### సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు.. వర్చువల్‌గా కోర్టుకు అల్లు అర్జున్ హాజరు

హైదరాబాద్, జూన్ 22: సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో నాంపల్లి కోర్టు విచారణకు హీరో అల్లు అర్జున్ హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుకు నాంపల్లి కోర్టు అనుమతివ్వడంతో ముంబై నుంచి వర్చువల్‌గా అల్లు అర్జున్ అటెండ్ అయ్యారు. ఈ కేసులో మిగిలిన నిందితులు వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరయ్యారు.

# సీఐటీయు తోనే కార్మికుల సంక్షేమ బోర్డు

## కార్మికుల సంక్షేమానికి తపించిన మేస్త్రీ వీరయ్య




కారేపల్లి,ప్రజాదర్బర్ జూన్ 22 కేంద్ర,రాష్ట్ర పాలకులు కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. సోమవారం సింగరేణి మండల విశ్వనాధపల్లిలో భవన నిర్మాణ కార్మిక సంఘం(సీఐటీయు) సింగరేణి మండల అధ్యక్షులు చిత్తులూరి వీరయ్య సంస్మరణ సభ శనగ రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈసభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సరళీకృతం పేరుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానం 4 లేబర్ కోడ్ లు తీసుకొచ్చిందన్నారు. కార్మిక చట్టాల రద్దుతో యాజమాన్యల దయా దక్షణ్యాలపై కార్మికుల భవిష్యత్తు ఆధారపడిందన్నారు. 8 గంటల పని నుండి 12 గంటల పని అమలు కానుందని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులకు సీఐటీయు పోరాట ఫలితంగా దేశవ్యాప్తంగా సాధించుకున్న సంక్షేమ బోర్టు పరిధి కుషించే పన్నాగం నడుస్తుందన్నారు. దానిలో భాగంగానే కార్మికుల సంక్షేమానికి వినియోగించాల్సిన వెల్ఫేర్ బోర్డు నిధులను ఇతర రంగాలను తరలిస్తున్నారని తెలిపారు. కార్మికులను అన్యాయం చేసే 4 లేబర్ కోడ్ లను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయమని చెప్పిన కాంగ్రెస్ నేడు లేబర్ కోడ్ ల అమలుకు సన్నహాలు చేస్తుందని విమర్శించారు. తన వద్ద పని చేసే కార్మికుల సంక్షేమానికి పరితపించే వ్యక్తి వీరయ్య మేస్త్రీ అని కొనియాడారు. భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముదాం శ్రీను, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు లు మాట్లాడుతూ నిత్యం 100 మందికి పని కల్పించటమే కాకుండా వారి సంక్షేమం చూచే వ్యక్తి కాబట్టే వీరయ్య మేస్త్రీ అందరి అభిమానాన్ని చూరగొన్నారన్నారు. వివాద రహితుడైన మేస్త్రీ వీరయ్య ను రక్షించుకోవటానికి కుటుంబ సభ్యులే కాకుండా సీఐటీయు, సీపీఐ(ఎం) తరుపున ఎంతో పరితపించారని అయినా వీరయ్యను రక్షించలేకపోయామన్నారు. నిర్మాణ రంగంలో తన నైపుణ్యం, రాజీలేనితనంతో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎదిగారని కొనియాడారు. కార్మికుల వేల్ఫేర్ బోర్డు ఏర్పాటు జరిగిన పోరాటాలలో వీరయ్య పాత్ర శ్లాఘనీయమన్నారు. వేల్ఫేర్ బోర్డు నుండి నిర్మాణ కార్మికులకు లబ్ధి చేకూరటానికి తపించే వారన్నారు. సభకు ముందు కారేపల్లి క్రాస్ రోడ్ లో నిర్మించిన వీరయ్య మేస్త్రీ స్తూపాన్ని భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముదాం శ్రీను అవిష్కరించగా, సీఐటీయు జెండాను మండల అధ్యక్షులు కేలోత్ రవి ఎగరవేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, హమాలీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ముక్కా సీతారాములు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.కె హుస్సెన్, ఉపసర్పంచ్ బొమ్మల ధనమ్మ, ఎస్ఎస్ఎస్ బ్రిక్స్ అధినేత వీరెల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెసు నాయకులు పగడాల మంజుల, అడ్డగోడ ఐలయ్య, తిరుమలరావు, బీఆర్ఎస్ నాయకులు హన్మకొండ రమేష్, బీజేపీ నాయకులు తురక నారాయణ, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు రేగళ్ల మంగయ్య, వల్లభినేని మురళి, వడ్డె అజయ్ బాబు, తలారి దేవప్రకాష్, కరకపల్లి రాయమల్లు, పాసిన్ని నాగేశ్వరరావు, భాగం వెంకటప్పారావు, సీఐటీయు నాయకులు ఎస్.కే.సైదులు, అబ్దుల్ వాహేద్, మున్నా, కిరణ్. ఆదెర్ల వినయ్ కుమార్, ఆరెల్లి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో సిసి రోడ్లు అంగన్వాడి కేంద్రం నిర్మాణం



నేరేడుచర్ల మండలం పుల్గంబండ తండ గ్రామ పంచా యతీ లో తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో,పుల్గంబండ తండ గ్రామంలో ఎంజి ఎం ఆర్ ఈ జి ఎస్ నిధులతో సంఘ బంధం భవనము 10 లక్షలు , అంగన్వాడీ కేంద్రం 12 లక్షలు మరియు సిసి రోడ్ 5 లక్షల రూపాయలతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకట్ రెడ్డి ఎంపీడీవో డి సోమసుందర్ రెడ్డి , ఎంపీవో ఇ. నాగరాజు మరియు ఏ ఈ.పి.ఆర్ కళ్యాణ్, శంకుస్థాపన చేశారు. ఇట్టి కార్యక్రమంలో పుల్గంబండ తండ గ్రామ సర్పంచ్ బానోతు మంగమ్మ , ఉప సర్పంచ్ బానోతు మంగ, వార్డ్ మెంబెర్స్ బానోతు రంగమ్మ, బానోతు నాగరాజు, రామావత్ సైదమ్మ, రామావత్ కోటేశ్వర్ రావు అంగోతు చిన్ని మరియు పంచాయతీ కార్యదర్శి మచ్చ నర్సింహా,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ వాహిని జిల్లా యువ అయాం సభ్యునిగా పెందోట పృథ్వీరాజ్...



సుల్తానాబాద్, జూన్-22(ప్రజా దర్బార్) : పెద్దపల్లి జిల్లాలో ఆదివారం హిందూ వాహిని జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందూ వాహిని ప్రాంత సంఘటక్ ముడుపు యాది రెడ్డి, రాష్ట్ర సంయోజక్ మల్లికార్జున్, రాష్ట్ర సదస్సుల విభాగం నాయకుడు పైతరి రాజు హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హిందూ వాహిని పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఉయ్యాంకార్ సాయి కుమార్, పెందోట పృథ్వీరాజ్‌ను హిందూ వాహిని జిల్లా యువ అయాం సభ్యునిగా నియమించారు. అనంతరం నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పెందోట పృథ్వీరాజ్ మాట్లాడుతూ, సనాతన ధర్మ పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తున్న హిందూ వాహిని సంస్థలో సేవలు అందించే అవకాశం లభించడం తనకు గర్వకారణమని అన్నారు. సంస్థ ఆశయాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా యువ అయాం సభ్యునిగా నియమించిన హిందూ వాహిని ప్రాంత సంఘటక్ ముడుపు యాది రెడ్డి, రాష్ట్ర సంయోజక్ మల్లికార్జున్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఉయ్యాంకార్ సాయి కుమార్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా క్రాంతి హై స్కూల్ 27వ వార్షికోత్సవ వేడుకలు

ఆర్మూర్ జూన్ 22 (ప్రజా దర్బార్ ) ఆర్మూర్ పట్టణం లోని కాంతి హైస్కూల్ లో పాఠశాల యొక్క 27 వవార్షికోత్సవ వేడుకలు విద్యార్థిని విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. కాంతి హై స్కూల్ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ కాంతి గంగారెడ్డి, మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణంలో 1999 వ సంవత్సరంలో ఎన్నో ఆశయాలతో విద్య అభివృద్ధే ధ్యేయంగా గట్టి దృఢ సంకల్పంతో విద్యా పరిమాణాలకు అనుకూలంగా మా యొక్క పాఠశాలను స్థాపించి నేటికి 27 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని తెలిపారు. ఈ యొక్క సుదీర్ఘ ప్రయాణంలో ఆర్మూర్ పట్టణంలో కార్పొరేట్ కి దీటుగా విద్యారంగంలో పాఠశాలకు కావలసినటువంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు నాణ్యమైన పద్ధతిలో బోధించడానికి కావలసినటువంటి పరికరాలను మా పాఠశాలలో తీసుకురావడం చాలా గర్వంగా ఉంది అని చెప్పారు. ఈ యొక్క కాంతి పాఠశాలలో గత 27 సంవత్సరాలుగా విద్య, సాంస్కృతిక మరియు క్రీడారంగంలో విశేష అందిస్తూ వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బట్టలు వేసిందని విద్యార్థిని విద్యార్థులకు తెలియ జేశారు. ఈ శుభ సందర్భంలో చిన్నారి బాలబాలికలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులందరికీ సమక్షంలో కేక్ కట్ చేసి పిల్లలందరికీ స్వీట్స్ తినిపించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు కాంతి హై స్కూల్ మేనేజ్మెంట్ తదితరులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులను నిలువుదోపిడీ చేస్తున్న యాజమాన్యాలు

### - విద్యాశాఖ అధికారులకు వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు ఆరెకంటి మురళి - తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్


చింతపల్లి, జూన్ 22 (ప్రజా దర్బార్): చింతపల్లి మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు విద్యాసంస్థలుగా కాకుండా 'స్టేషనరీ షాపులు', 'టైలరింగ్ కేంద్రాలు'గా మారిపోయాయని బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు ఆరెకంటి మురళి మండిపడ్డారు. సోమవారం ఆయన చింతపల్లి మండల విద్యాశాఖ అధికారి ( ఎం ఈ ఓ) నీరుడు అంజయ్యని కలిసి, ప్రైవేట్ పాఠశాలల అక్రమాలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ.. పాఠశాలల్లో విద్యాబోధన కంటే వ్యాపారానికే యాజమాన్యాలు ప్రాధాన్యతనిస్తున్నాయని ఆరోపించారు. యాజమాన్యాల 'వ్యాపార' అక్రమాలు: అధిక ధరల దోపిడీ: విద్యార్థులకు కావాల్సిన యూనిఫామ్, నోట్ బుక్స్, టై, బెల్టులను పాఠశాలల లోపలే లేదా వారు సూచించిన నిర్దిష్ట షాపుల్లోనే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారు. బయట మార్కెట్ ధరతో పోలిస్తే మూడు, నాలుగు రెట్లు అధికంగా ధరలు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం వేస్తున్నారు. అవసరం లేని పుస్తకాల భారం: ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు కూడా కిలోల కొద్దీ పుస్తకాలను అంటగడుతున్నారు. మొదటి తరగతి విద్యార్థికి 20 నుండి 40 పుస్తకాలు కొనిపిస్తూ, సిలబస్ ప్రాక్టీస్ పేరుతో అనవసరమైన ఖర్చులు పెంచుతున్నారు. ఆర్థిక దోపిడీ: బయట మార్కెట్‌లో 1,500 నుండి 2,000 రూపాయలకే వచ్చే పుస్తకాల కిట్‌కు పాఠశాలల్లో 15,000 నుండి 20,000 రూపాయల వరకు చార్జ్ చేస్తున్నారు. తెలంగాణలో



విద్యా వ్యవస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని మురళి ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నాయని పేర్కొన్నారు. గురుకుల విద్యాసంస్థలను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, మౌలిక సదుపాయాల కల్పనలో విఫలమైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ ప్రచారాన్ని పక్కనపెట్టి, తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని, ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టేలా విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని మురళి డిమాండ్ చేశారు.

# 91 లక్షల ధాన్యం స్కాం కాదు.. కోట్ల రూపాయల కుంభకోణం: టీఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్ మజీద్





రాజన్న సిరిసిల్ల, జూన్ 22, ప్రజాదర్బార్ ప్రతినిధి :రాజన్న సిరిసిల్ల జిల్లాలో వెలుగుచూసిన ధాన్యం అక్రమ రవాణా వ్యవహారం కేవలం రూ.91 లక్షల ప్రభుత్వ నిధుల దుర్వినియోగం కాదని, ఇది రూ.5 నుంచి రూ.6 కోట్ల వరకు జరిగిన భారీ కుంభకోణమని జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) జిల్లా ఇంచార్జ్ మజీద్ అన్నారు. ఈ వ్యవహారంలో రాజకీయ నాయకులు, సంబంధిత అధికారులు సహా పలువురు ప్రమేయం ఉన్నట్లు ప్రచారం జరుగుతోందని, వారందరినీ గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మజీద్ మాట్లాడుతూ, ధాన్యం అక్రమ రవాణా కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసి రూ.14.16 లక్షల నగదు స్వాధీనం చేసుకోవడంతో పాటు బ్యాంకుల్లో ఉన్న రూ.46.21 లక్షలను సీజ్ చేసిన పోలీసు శాఖ పనితీరును అభినందించారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగానే తూకం వేసి రైతుల వివరాలను నమోదు చేస్తారని, అనంతరం ట్రక్ షీట్ జారీ చేసి గోదాములకు తరలిస్తారని తెలిపారు. గోదాముల్లో ధాన్యం దిగింపు చేసిన తర్వాత ఆన్‌లైన్‌లో నమోదు అవుతుందని, అన్ని ప్రక్రియలు పూర్తయిన తర్వాతే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని చెప్పారు. ఇంత పకడ్బందీ వ్యవస్థ ఉన్నప్పటికీ భారీ స్థాయిలో కుంభకోణం జరగడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఈ కుంభకోణం కారణంగా రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసును సమగ్రంగా విచారించి, ఇందులో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ అధినేత కవిత రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం ఖాయమని, పాంచజన్యం పథకాల ద్వారా ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి-ఉద్యోగాలు, రైతు సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉన్నారని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రత్యేక గదులు ఏర్పాటు చేసి, ప్రత్యేక సిబ్బందిని నియమిస్తామని కవిత హామీ ఇచ్చినట్లు చెప్పారు. సమావేశంలో కదిరే భాస్కర్, సయ్యద్ జావిద్, ఓర్సు అశోక్, బైరి రాజేష్, సయ్యద్ మౌలా, తోట కనకయ్య, అంతర్పుల బాబు, బండి శ్రీహరి, మండేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు

## నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ మంజూరుకై వినతి పత్రం అందజేత



వెల్దండ జూన్ 22 (ప్రజాదర్బార్)వెల్దండ నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సోమవారం కడ్తాల్ మండల లోని నూతన ఎంపీడీఓ కార్యాలయు,భావన ప్రారంభోత్సవం సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మంత్రి నూతన భవన నిర్మాణానికి సానుకూలంగా స్పందించారని గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి రషీద్, పసునోజు పురుషోత్తమాచారి, గుద్దటి కిష్టల్, మసిగుండ్ల వెంకటేష్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాదేపల్లి మల్లయ్య,,మరేపల్లి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ యుయు అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ పోస్టల్ ద్వారా పోగొట్టుకొన్న సెల్ ఫోన్ బాధితునికి అందజేత



కాల్వశ్రీరాంపూర్,జూన్ 22(ప్రజాదర్బార్):మండలంలోని మంగపేట గ్రామానికి చెందిన కనిగంటి సాయికుమార్ ఇటీవలి తన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకోవడం తో కాల్వ శ్రీరాంపూర్ పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేయగా సిఈఐఆర్ పోస్టల్ ద్వారా పోగొట్టుకొన్న సెల్ ఫోన్ గుర్తించి బాధితునికి సోమవారం కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ లో అందజేశారు. ఈ సందర్భంగా పోలీసు వారు మాట్లాడుతూ..మొబైల్ ఫోన్లు చోరీకి గురైన,పోగొట్టుకున్న బాధితులు సీఈఐఆర్ (సెంట్రల్ ఈక్విమెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా తమ ఫోన్లను ట్రాక్ చేసి తిరిగి పొందే అవకాశం ఉందని వివరించారు. చోరీ జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా దొంగతనమైన మొబైల్ ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించవచ్చని తెలిపారు. చోరి అయిన ఫోన్ ల వివరాలను సీఈఐఆర్ పోర్టల్ లో ఎంట్రీ చేసి రికవరీలో సహాయపడిన సిబ్బందిని ఎస్సై వెంకటేష్ అభినందించారు. పోగొట్టుకున్న తమ ఫోన్ ను రికవరీ చేసి అందించిన ఎస్ఐ కి ఈ సందర్భంగా బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఎవరైనా మొబైల్ ఫోన్లు,అనుమానిత వస్తువులు,దొరికినట్లయితే వాటిని పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని పోలీస్ వారు తెలిపారు.

## భక్తిశ్రద్ధల నడుమ శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం..

ఎద్ద శంకరంపేట్, జూన్ 22( ప్రజా దర్బార్) పెద్దశంకరంపేట: శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో సోమవారం భక్తిశ్రద్ధల నడుమ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కీర్తిశేషులు విగ్రహం రామగౌడ్ చిన్న కుమారుడు,ధర్మకర్త విగ్రహం వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.. వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు, కళ్యాణోత్సవ కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ రేణుక ఎల్లమ్మ దర్శించుకున్నారు. కళ్యాణం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూల అలంకరణ ఆకర్షణగా నిలిచింది.. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. భక్తులు అమ్మవారి దర్శించుకుని తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. మంగళవారం అమ్మవారికి సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించనున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆలయ ధర్మకర్త వేణుగోపాల్ గౌడ్ తెలిపారు..





# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలి

## -రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలి : జిల్లా కలెక్టర్ అంకిత్



బూర్గంపహాడ్ ప్రజాదర్బార్ జూన్ 22 విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్ర కారం నాణ్యమైన, పోషకాహారం అందించాల ని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదే శించారు. బూర్గంపాడు మండలంలో జిల్లా కలె క్టర్ అంకిత్ సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మొదట తెలంగాణ అల్పసం ఖ్యాక గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ పాఠశాలలోని కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, తరగతి గదులు, వసతి గృహాలను పరిశీలిం చారు. కిచెన్ షెడ్‌లో వంటల తయారీ విధానా న్ని పరిశీలించి వంటశాల, భోజనశాల పరిసరాల్లో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించా లని సూచించారు. మెనూ చార్ట్‌ను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారమే ఆహారం అందుతున్నదా లేదా అని ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మెనూ అమ లులో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూడాలని సూచించారు. అనంతరం స్టోర్ రూమ్‌ను పరిశీలించి నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, నిత్యావసర సరుకులు, కూరగాయల నాణ్యతను తనిఖీ చేశారు. ఎప్పటికప్పుడు తాజా కూరగాయలను మాత్రమే వంటకు వినియో గించాలని, ఆహార పదార్థాల నిల్వ, వినియో గంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పా టించాలని ఆదేశించారు. విద్యార్థులకు అం దించే ఆహారం నాణ్యత విషయంలో రాజీ ప డవద్దని సూచించారు. విద్యార్థులతో మాట్లా డిన కలెక్టర్ పాఠశాలలో అందుతున్న విద్య, వసతి, భోజనం, తాగునీరు, ఇతర మౌలిక స దుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. నూ తన విద్యా సంవత్సరంలో విద్యార్థుల చేరిక లు, హాజరు శాతం, బోధనా కార్యక్రమాల ని ర్వహణ తదితర అంశాలపై ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవస రమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచిం చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు నిరంతరం అందుబాటులో ఉండేలా జిల్లా క లెక్టర్ అంకిత్ అన్నారు. మోరంపల్లి బంజర గ్రామంలోని శ్రీ లక్ష్మి గణపతి ఫెర్టిలైజర్ దుకాణా న్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు అవ సరమైన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు తగినంతగా అందుబాటులో ఉన్నా యా లేదా అనే విషయాన్ని వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. దుకాణం లోని పత్తి విత్తనాల ప్యాకెట్లు, వివిధ రకాల ఎరువులు, పురుగుల మందుల నిల్వలను త నిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి ని ల్వలు, విక్రయాల వివరాలను అడిగి తెలుసు కున్నారు. గోదాములో నిల్వ ఉంచిన యూరి యా బస్తాలను పరిశీలించి నిల్వల పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలని డీలర్లకు సూచించారు. రైతులకు నాణ్యమైన వ్యవసా య ఇన్‌పుట్లు అందించడంలో నిర్లక్ష్యం ఉండ రాదన్నారు. స్టాక్ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నిల్వలు, విక్రయాల వివరాలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. వ్యవసాయ సీజన్‌లో రైతులకు అవసరమైన ఎరువుల సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా వ్యవసాయ శాఖ అధికారులు ని రంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశిం చారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్ర యాలు, నిబంధనల ఉల్లంఘనలు జరిగితే సం బంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మ ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపా డు తహశీసిల్దార్ కె.ఆర్.కె.వి ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య, ఎంపీడీవో జమలా రెడ్డి, ఎంపీవో రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ నాగజ్యోతి, వ్యవసాయ శాఖ అధికారి ఏవో శంకర్, హౌసింగ్ ఏడి, జి పి ఓ లు తదిత రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారిన జిపి కార్మికుల బతుకులు మారడం లేదు

## ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి.




తొర్రూరు రూరల్ మహబూబాబాద్ జూన్ 22 (ప్రజాదర్బార్): ఎన్ని ప్రభుత్వాలు మారినా గ్రామపంచాయతీ కార్మికుల బ్రతుకులు మాత్రం మారడం లేదని ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపించారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ మేరకు సోమవారం మహబూబాబాద్ కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజెసారు. అనంతరం డీపీవో ఆఫీస్ లో వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన గ్రామపంచాయతీ కార్మికుల బతుకులు మారడం లేదని అన్నారు. అనేక సంవత్సరాల నుండి ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా అభద్రత భావంతో పనిచేస్తున్న చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు పీఎఫ్ అమలు చేయాలని కోరుతున్నాం. పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు 26 వేల రూపాయలు పెంచి ఇవ్వాలని కోరుతున్నాం . కనుక కార్మికులు కట్టాల్సిన ప్రావిడెంట్ ఫండ్ వాటాను కూడా ప్రభుత్వమే భరించేటట్లు ఉండాలని డిమాండ్ చేసారు. గత నెల కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ నెలకి 50 నుంచి 60 కోట్లు గ్రామపంచాయతీ జీతాలకోసం కేటాయించి ప్రతినెల ఒకటవ తేదీ నాడు జీతాలు అందించాలని ప్రకటించినప్పటికీ నేటికీ ఒక్కరి కూడా రాలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో రెండు నెలల వేతనాలు పెండింగ్ ఉన్నాయని అక్కడక్కడ కొన్ని మండలాలలో, కొన్ని గ్రామాలలో నాలుగు నెలల వరకు కూడా జీతాలు పెండింగ్లో ఉన్నాయని వారి ఆరోపించారు. ముఖ్యమంత్రి గారి ప్రకటన ప్రకారం ప్రతి నెల ఒకటవ తేదీ నాడు జీతాలు గ్రీన్ ఛానల్ ద్వారా ఇవ్వాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు జీవో 60ని అమలు చేస్తున్నారని అదే పనులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు 3 క్యాటగిరీలుగా విభజించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాంమని అన్నారు మల్టీపర్పస్ జీఓ 51 రద్దు చేయాలని కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని, ముఖ్యమంత్రి గారు పెంచిన జీతాలను గ్రామపంచాయతీ వర్కర్లకు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని,పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ అమలు చేయాలని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని పని భారం తగ్గించాలని అన్నారు. మల్టీపర్పస్ జీవో 51 నీ రద్దు చేయాలని,కారోబార్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని . రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని చనిపోయిన కుటుంబానికి 10 లక్షలు గ్రాటివిటీ ఇవ్వాలన ప్రభుత్వాన్ని రవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు గదరబోయిన సంతోష్, జిల్లా నాయకులు గుండాల సోమ నరసయ్య శ్రీకాంత్ ఉదయ్ రమేష్ వెంకన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారులి

# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఇక పోరాటాలే - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ డిమాండ్



జూన్ 22 ప్రజా దర్బార్ నాగర్ కర్నూల్... టౌన్... న్యూస్... 1 పెద్ద కొత్తపల్లి మండల పరిధిలోని దేదినేనిపల్లి గ్రామంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పార్టీ జెండా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ నాయకులు రాధాకృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకుఇచ్చినటువంటి హామీలను అమలు చేయకపోతే ఇకపై పోరాటాలు ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో రెండవ విడత లోనైనా పక్షపాత ధోరణి అమలు చేయకుండా నిజమైన అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా దేశంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ మాత్రమేనని 100 సంవత్సరాలుగా దేశంలో పేద ప్రజల అభ్యున్నతికై నిరంతరం పోరాటాలు చేస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు సాధించడంలోనూ చట్టాలను రూపొందించడంలోనూ సిపిఐ పాత్ర గొప్పదని అదేవిధంగా తెలంగాణలో రైతంగ సాయుధ పోరాటాన్ని నడిపి రజాకర్లను తరిమి 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని నాటి నుండి పరిష్కారం కొరకు నిరంతరం ముందుండి పోరాడేటటువంటి ఏకైక పార్టీ సిపిఐ మాత్రమే అని వారు ఈ సందర్భంగా తెలియజేశారు అంతేకాకుండా నేటి ప్రభుత్వాలు కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే మునుముందు ప్రజా పోరాటాల ద్వారానే ప్రభుత్వాలకు గుణపాఠం చెప్తామని ఈ సందర్భంగా ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తన్నీరు నరసింహ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మి పతి, మండల సీనియర్ నాయకులు కందికొండ స్వామి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు టి మల్లయ్య, తుపాకుల వెంకటేష్,సాయిలు, మద్దిలేటి, బాల పిరు,కల్వకోలు గ్రామ కార్యదర్శి సంఘం కృష్ణ, పర్వతాలు, చందు, గోపాల్, కేశవులు, ప్రకాష్, పర్వతాలు, రామకృష్ణ, ఉషన్న గౌడ్, యాదయ్య, జ్యోతి, సంపూర్ణ, ఎల్లమ్మ, అంజన్నమ్మ, గిరిజ, చంద్రకళ, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సభ ప్రాంగణాన్ని ఎంపిక చేసి రైతు ఆశీర్వాదం సభ నామకరణం.. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క



ప్రజా దర్బార్ చింతకాని జూన్ 22....(ప్రతినిధి) చింతకాని మండల పరిధిలోని మూడు ప్రాంతాలను సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఖమ్మం జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ తో కలిసి సభ ప్రాంగణం పరిశీలించారు, మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో గల జగన్నాథపురం లో సీఎం సభకు అనువైన ప్రాంతంగా ఎంపిక చేసి రైతు ఆశీర్వాద సభాగ బట్టి నామకరణం చేశారు, చింతకాని మండలంలో ని జగన్నాథపురం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సభ ప్రాంగణాన్ని అధికారికంగా రైతు ఆశీర్వాద సభగా ప్రకటించారు ఈ సందర్భంగా బట్టి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి వెన్నుముకైనా రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని అని ఆయన అన్నారు, రైతుల కష్టానికి గౌరవం తెలుపుతూ వారి ఆశీర్వాదంతోనే రాష్ట్రం మరింత ప్రగతి సాధిస్తుందని పేర్కొన్నారు. రైతుల ఆశీర్వాదమే తెలంగాణ అభివృద్ధి అని ముఖ్య కార్యకర్తల సమావేశంలో మట్టి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ,పెట్టుబడి సహాయం, సదుపాయాల కల్పన వంటి పలు కార్యక్రమాలు రైతుల అభివృద్ధికై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉదని అని ఆయన అన్నారు, 30 వ తారీకు జరగబోయే బహిరంగ సభకు వేలాదిగా రైతులు, వ్యవసాయ కూలీలు ,కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన సమావేశాన్ని ఉద్దేశించి చెప్పారు ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, సుడా చైర్మన్ దుర్గాప్రసాద్, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మడపల్లి భాస్కర్ గౌడ్, కొప్పుల గోవిందరావు, చింతకాని సర్పంచ్ కిలారి మనోహర్ బాబు, వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వరావు, తోటకూరి ప్రగతి,వివిధ శాఖ అధికారులు పార్టీ శాఖ అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమాన్ని పాల్గొంటున్నారు.

# 20 కోట్ల నిధులతో సిరిసవాడ వద్ద వంతెన నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జూన్ 22 (ప్రజా దర్బార్) నాగర్‌కర్నూల్ జిల్లాలోని సిర్సవాడ సమీపంలో దుందుభి వాగుపై రూ.20 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న వంతెన పనులకు నేడు పంచాయతీరాజ్ ಡ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి ఎంపీ మల్లు రవి నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కాసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సిర్సవాడ, మాదారం, గుడిగానిపల్లి తదితర గ్రామాల ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వంతెన నిర్మాణం ఇప్పుడు సాకారం కావడం సంతోషకరమని అన్నారు. ఈ వంతెన నిర్మాణంతో గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు విద్యార్థులు, రైతులు, అత్యవసర సేవలు పొందే ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి సీతక్క కి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

# కంగ్టి సర్కిల్ పరిధిలో వరుస సైబర్ మోసాలు అప్రమత్తంగా ఉండాలని:సీఐ వెంకట్ రెడ్డి



కంగ్టి జూన్ 22( ప్రజా దర్బార్) సంగారెడ్డి జిల్లా కాంగ్టి సర్కిల్ పరిధిలో రెండు వేర్వేరు సైబర్ మోసాల ఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రజలు అపరిచిత లింకులు, ఏపీక్ ఫైళ్లు ఓపెన్ చేయవద్దని, ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని సీఐ హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లాలో సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. మహదేవ్‌పల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి బ్యాంక్ డీటెయిల్స్ అప్‌డేట్ చేయాలంటూ ఫోన్ కాల్ చేశారు. ఆ సమయంలో అతని కూతురు కాల్ లిఫ్ట్ చేసి, వారు పంపిన లింక్‌ను నిజమని నమ్మి ఓపెన్ చేయడంతో ఫోన్ హ్యాక్ అయింది. అనంతరం బాధితుడి బ్యాంక్ ఖాతాలో కారు లోన్ కింద జమ అయిన రూ.4 లక్షల 24 వేల రూపాయలను సైబర్ నేరగాళు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇక కంగ్టి మండలంలోని ఎన్కెమురి గ్రామంలో కూడా ఇదే తరహా ఘటన చోటుచేసుకుంది. “యోనా యాప్ అప్‌డేట్” పేరుతో వాట్సాప్‌లో వచ్చిన ఏపీక్ ఫైల్‌ను ఓపెన్ చేయడంతో బాధితుడి ఫోన్ హ్యాక్ అయ్యి, అతని బ్యాంక్ ఖాతా నుంచి రూ.5 లక్షల 48 వేల రూపాయలు మాయమయ్యాయి. మోసపోయినట్లు గుర్తించిన బాధితులు వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయగా, సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేశారు.

# క్రీడా ప్రాంగణం స్థలాన్ని కాపాడండి - జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యుడు టీ. రవీందర్ రెడ్డి



జిన్నారం, జూన్ 22 (ప్రజాదర్బార్): బొల్లారం డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డ (బీరప్ప బస్తీ)లో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని సంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యుడు టీ. రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం అమీన్‌పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్‌కు బీజేపీ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, సర్వే నంబర్ 284లోని 0.27 ఎకరాల ప్రభుత్వ భూమిని తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు కేటాయించినప్పటికీ ప్రస్తుతం ఆ స్థలం అన్యాక్రాంతానికి గురవుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. యువత, క్రీడాకారుల అవసరాల కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని కబ్జాల నుంచి రక్షించి, క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రంపై స్పందించిన డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, సంబంధిత స్థలంపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని టౌన్ ప్లానింగ్ ఏసీపీకి ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకుడు జి. రాఘవేంద్ర రెడ్డి, బొల్లారం డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షుడు వి. శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ధాన్యం డబ్బులు, రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది -- ఇక వ్యవసాయం ముందుకు సాగేదెలా?



హుజురాబాద్/ ఇల్లందకుంట ప్రతినిధి, జూన్ 22 (ప్రజా దర్బార్): రైతులకు ధాన్యం విక్రయించిన బకాయిలు, రైతు భరోసా నిధులను సకాలంలో వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం పార్టీ ఇల్లంతకుంట మండల కార్యదర్శి చెల్పూరి రాము విమర్శించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన సమయంలో రైతులకు అత్యవసరంగా అవసరమైన ఆర్థిక సహాయం అందకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికే ధాన్యం విక్రయించిన రైతులు చెల్లింపుల కోసం ఎదురుచూస్తుండగా, రైతు భరోసా నిధులు కూడా ఖాతాల్లో జమ కాకపోవడం వల్ల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులు అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్నారని, ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే వ్యవసాయం ముందుకు సాగేదెలా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ధాన్యం బకాయిలు, రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రైతుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడి తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# గీతంలో ఉత్సాహభరితంగా యోగా దినోత్సవం

## - ఆనందంగా పాల్గొన్న గీతం ఉన్నతాధికారులు, సిబ్బంది, విద్యార్థులు



పటాన్ చెరు, జూన్ 22, (ప్రజాదర్బార్): రోగ్యం, శ్రేయస్సుకు యోగాను ఒక సంపూర్ణ విధానంగా ప్రోత్సహించేందుకు, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని క్రీడా విభాగం సోమవారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అత్యంత ఉత్సాహభరితంగా జరుపుకుంది. ప్రాంగణంలోని అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులను గాంధీ స్క్వేర్ లో ఒకచోట చేర్చి యోగ సాధన చేయించారు. అన్ని వయస్సుల వారిలో శారీరక శక్తి, మానసిక ఆరోగ్యం, భావోద్వేగ సమతుల్యత, ఆరోగ్యకరమైన దీర్ఘాయువును ప్రోత్సహించడంలో యోగా పాత్రను నొక్కి చెప్పే ఈ ఏడాది విశ్వవ్యాప్త ఇతివృత్తం 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా'కు అనుగుణంగా ఈ వేడుకను నిర్వహించారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగాభ్యాసాల ప్రాముఖ్యత, వాటి ప్రాధాన్యతపై పరిచయంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. దీని తరువాత, భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ సూచించిన కామన్ యోగా ప్రోటోకాల్ కు అనుగుణంగా యోగాసనాలు, కపాలభాతి, ప్రాణాయామం, ధ్యానంతో కూడిన మార్గదర్శక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యోగ సాధనలో అంతా చురుకుగా పాల్గొని, యోగా యొక్క శాస్త్రీయ ప్రయోజనాలపై విలువైన అవగాహన పొందారు. క్రమం తప్పని యోగా సాధన చురుకైన జీవనశైలికి, ఒత్తిడి నియంత్రణకు, వ్యాధుల నివారణకు, సంపూర్ణ శ్రేయస్సుకు ఎలా దోహదపడుతుందో శిక్షకుడు వివరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం–క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తో పాటు పలువురు విభాగాధిపతులు హాజరయ్యారు. వీరంతా ఆరోగ్యకరమైన, మరింత సమతుల్యమైన జీవనశైలి కోసం ఈ ప్రాచీన క్రమశిక్షణను స్వీకరించడానికి అందరితో కలిసి సాధన చేశారు. ఈ వేడుకలలో భాగంగా, పాల్గొన్న వారందరికీ టీ–షర్టులు పంపిణీ చేశారు. హాజరైన వారందరిలో ఐక్యత, శ్రేయస్సు, సామూహిక స్ఫూర్తిని పెంపొందిస్తూ, సామూహిక ఫోటో సెషన్ తో పాటు, రుచికరమైన అల్పాహారంతో ఈ కార్యక్రమం ముగిసింది.

# మండల విద్యా శాఖ అధికారి మనోహర్ కృషితో పౌల్ట్రీ పరిశ్రమలో పనిచేసే కార్మికుల పిల్లలకు అక్షరఅభ్యాసం.

## - ప్రముఖ సామాజిక వేత్త, పౌల్ట్రీ ఫెడరేషన్ నాయకులు పాతూరి వెంకటరావు ఆర్థిక సహకారంతో విద్యా వాలంటీర్ నియామకం. మరియు బ్యాగులు, పలకలు, పుస్తకాలు అందజేత.-ముఖ్య అతిథులుగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్ మరియు వైస్ చైర్మన్ అందే మోహన్, కార్మిక, ఉపాధ్యాయ సంఘాల నాయకులు.



రంగారెడ్డి జిల్లా బ్యూరో 22 జూన్ (ప్రజాదర్బార్):– రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధి 6 వ వార్డులో గల ఎంపీ శేషయ్య నగర్ పౌల్ట్రీ కాంప్లెక్స్ లో ప్రభుత్వం నిర్వహిస్తున్న "బడిబాట" కార్యక్రమాన్ని మండల విద్యా శాఖ అధికారి మనోహర్ నేతృత్వంలో , పౌల్ట్రీ రైతుల సహకారంతో నిర్వహించి, కార్మికులకు అవగాహన కల్పించారు. సుమారు 60 మంది చిన్నారులను గుర్తించి వారిని ప్రభుత్వ బడుల్లో చేయించే విధంగా కృషి చేశారు. అందులో భాగంగా సోమవారం నాడు ఎంపీ శేషయ్య నగర్ లో ఎంపీ శేషయ్య నాగరత్నమ్మ కమ్యూనిటీ హాల్ లో సుమారు 60 మంది చిన్నారులకు బ్యాగులను, పలకలను, పుస్తకాలను అందించి అందరికీ అక్షరాభ్యాసం చేయించారు... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, ప్రముఖ సామాజిక వేత్త, పౌల్ట్రీ ఫెడరేషన్ నాయకులు పాతూరి వెంకటరావు, కార్మిక నేత పినపాక ప్రభాకర్, ఉపాధ్యాయ సంఘాల నేతలు తిరుమలయ్య, నరసింలుగౌడ్ లు పాల్గొనారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి మనోహర్ మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్వహిస్తున్న బడి బాట కార్యక్రమంలో భాగంగా ఈ రోజు పౌల్ట్రీ పరిశ్రమలో పనిచేసే కార్మికుల పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని ప్రయోజులుగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో గత వారం రోజులుగా కార్మిక, ఉపాధ్యాయ సంఘాల నేతల సహకారంతో పౌల్ట్రీ రైతుల తోడ్పాటుతో సుమారు 60 మంది చిన్నారులను గుర్తించినట్లు తెలిపారు. ఇంకా సుమారు 20 మంది మిగిలినట్లుగా ఉన్నారని, వారినికోడా గుర్తిస్తాము అన్నారు. అనంతరం పౌల్ట్రీ ఫెడరేషన్ నాయకులు, సామాజిక వేత్త పాతూరి వెంకటరావు గారిని కలసి అక్కడ ఉన్న పరిస్థితులను వివరించగా ఒక విద్యా వాలంటీర్ కు నిరంతరాయంగా వేతనం చెల్లిస్తామని , పిల్లలకు అన్ని రకాల సౌకర్యాలకు సహకరిస్తానని చెప్పటం సంతోషదాయకం అన్నారు. అంతే కాకుండా పిల్లలకు బ్యాగులు, పలకలు, పుస్తకాలు కూడా అందించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పూర్తిగా కార్మిక సంక్షేమ సంఘం నాయకులు పినపాక ప్రభాకర్ సహకారం మరువలేనిదని కొనియాడారు. విద్యాభివృద్ధికి ఎప్పుడూ సహాయ సహకారాలు అందిస్తా. – పాతూరి.

పౌల్ట్రీ ఫెడరేషన్ నాయకులు, సామాజిక వేత్త పాతూరి వెంకటరావు మాట్లాడుతూ... ఇలాంటి మంచి కార్యక్రమం మా కాంప్లెక్స్ లో జరగటం సంతోష దాయకంగా ఉందని, ఈ కృషి అంతా ఎంఈవో మనోహర్ గారిదే అన్నారు. విద్య కు సంబంధించి తమ నుండి ఎల్లపుడూ సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఎంఈవో కోరిక మేరకు నిరంతరంగా ఒక విద్యా వాలంటీర్ కు వేతనం చెల్లిస్తామని తెలిపారు.

పిల్లల విద్యాభివృద్ధికి మా వంతు సహకారం అందిస్తాం. మున్సిపల్ చైర్మన్మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్ మాట్లాడుతూ..... కార్మికుల పిల్లల కోసం ఆర్థికంగా సహకారం అందిస్తున్న వెంకటరావు గారిని అభినందించారు.. గత సంవత్సరం షాద్ నగర్ శాసన సభ్యులు 30 మంది పేద పిల్లలను 8 వ వార్డులో గల బడిలో చేర్పించారని నేటికి అవారందరూ చదువుకుంటున్నారని గుర్తు చేశారు. అన్ని దానాల్లో కెల్ల విద్యాదానం గొప్పది అన్నారు. ఇలాంటి కృషి చేస్తున్న ఎంఈవో మనోహర్ కు , ఉపాధ్యాయ సంఘాలు, కార్మిక సంఘాల నాయకులకు అభినందనలు తెలిపారు. వైస్ చైర్మన్ అందే మోహన్ మాట్లాడుతూ...పౌల్ట్రీ రైతుల సహకారంతో ఈ రోజు ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించటం అభినందనీయం అన్నారు. ఎలాంటి కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు... ఈ కృషి చేస్తున్న మనోహర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంక్షేమ సంఘం నాయకులు పినపాక ప్రభాకర్, యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి నర్సింలు గౌడ్, ఫరూక్ నగర్ మండల కార్యదర్శి బిజిలి సత్యం, టీయూపీఎస్ నాయకులు సురేష్ గౌడ్, సత్యం, పిఆర్టీయూ నాయకులు అంజనాయక్ , ఉపాధ్యాయులు చంద్రశేఖర్, విష్ణు, తిరుమలయ్య, సీఆర్పీలు రాధాకృష్ణ, భాగ్యలక్ష్మి, నాగమణి, ఉష,పాండు, పౌల్ట్రీ రైతులు బండారుపల్లి నాగేశ్వర రావు, మక్కపాటి సతీష్, కొత్త ప్రభాకర్, నువ్వుల నాగేశ్వర రావు, నాగమల్లేశ్వర రావు, కొర్రపాటి శ్రీను, పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు.


# జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి -- రైతులు ఆందోళన చెందవద్దు

### : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి జూన్ 22 జిల్లాలో రైతులకు యూరియా ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని, అవసరమైన మేరకు యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎరువుల సరఫరాను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా రైతులు సాగు చేస్తున్న పంటల విస్తీర్ణానికి అనుగుణంగా యూరియా పంపిణీ జరుగుతోందన్నారు. దీనివల్ల ఎరువుల సమాన పంపిణీతో పాటు అక్రమ నిల్వలు, మళ్లింపులను అరికట్టడం సాధ్యమవుతోందని పేర్కొన్నారు. గత వానాకాలంతో పోలిస్తే ప్రస్తుతం వరి నాట్లు నమోదైన విస్తీర్ణం తక్కువగా ఉన్నప్పటికీ రైతులు ముందస్తుగా యూరియాను కొనుగోలు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. కామారెడ్డి జిల్లాలో గత ఏడాది ఇదే సమయానికి 5,571 ఎకరాల్లో వరి నాట్లు నమోదుకాగా, ఈ ఏడాది ఇప్పటివరకు 250 ఎకరాల్లో మాత్రమే నాట్లు నమోదయ్యాయని పేర్కొన్నారు. అయినప్పటికీ గత ఏడాది ఇదే తేదీ నాటికి 2.37 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేయగా, ఈ ఏడాది 2.64 లక్షల బస్తాలను రైతులు కొనుగోలు చేశారని వివరించారు. జిల్లాలో ప్రస్తుతం 0.65 లక్షల యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని, అదనంగా అవసరమైన మేరకు నిల్వలను నిరంతరం సమకూరుస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లాలో 1.25 లక్షల ఎకరాల్లో వరి నర్సరీలు పెంచబడిన నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 85 లక్షల బస్తాలకు పైగా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు యాప్ ద్వారా బుకింగ్ చేసుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులను పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. రైతుల అవసరాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ తగిన నిల్వలను అందుబాటులో ఉంచుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు యూరియా లభ్యతపై ఎలాంటి అపోహలు, ఆందోళనలకు గురికాకుండా అవసరమైన మేరకు మాత్రమే ఎరువులను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు.

# విద్యాసంస్థల అవినీతిని కప్పిపుచ్చుకున్నందుకే కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు.

### బీసీ యువజన సంఘం నాయకులు మాదాసు సంజీవ్.



ప్రజాదర్బార్, కరీంనగర్ : అధికార పార్టీకి చెందిన ప్రైవేట్ విద్యా సంస్థల చైర్మన్ ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నీట్ పరీక్షలలో అవకతవకలు జరుగాయని దానికి బాధ్యులైన కేంద్ర మంత్రిపై విమర్శలు చేసిన ఆ చైర్మన్ కు కరీంనగర్ నిజామాబాద్, హైదరాబాద్, అదిలాబాద్,వరంగల్ జిల్లాలలో అనేక విద్యాసంస్థలు ఉన్నవి అలాంటి విద్యా సంస్థలలో విద్యార్థులకు ఎంత ఫీజులు వసూలు చేస్తున్నారు అలాగే విద్యార్థులను తల్లిదండ్రులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు మరి దానిని ఎందుకు బహిర్గతం చేయలేదని ఈరోజు కరీంనగర్ లో బీసీ సంఘాల కార్యాలయంలో బీసీ సంఘాల సమావేశంలో జిల్లా యువజన సంఘం నాయకులు మాదాసు సంజీవ్ అన్నారు. ఈ సందర్భంగా మాదాసు సంజీవ్ మాట్లాడుతూ ఈ అధికార పార్టీకి చెందిన చైర్మన్ యొక్క టెక్నో పాఠశాలలో కేవలం అడ్మిషన్ ఫీజు 25 వేల రూపాయలు వసూలు చేస్తున్నారు అలాగే ఇతర పాఠశాలలో ఇతర కళాశాలలో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారు ఇలా పేద విద్యార్థులను తల్లిదండ్రులను దోచుకుంటున్న ఆ విద్యాసంస్థల చైర్మన్ నీట్ పరీక్ష పై మాట్లాడడం విడ్డూరం యొక్క విద్యాసంస్థల చైర్మన్ గతంలో ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసినారు విద్యార్థులు తల్లిదండ్రులు నిరుద్యోగులు అందరు కలిసి గెలిపివ్వలేదు ఇలా ఇక్కడ కాకుండా వరంగల్ జిల్లాలో కూడా అక్కడ విద్యా సంస్థ చైర్మన్ కూడా అక్కడ నిరుద్యోగులు, విద్యార్థులు తల్లిదండ్రులు కూడా గెలిపించలేదు ఇలా విద్యాసంస్థల చైర్మన్ లకు రాజకీయాలకు అవకాశాలు ఇవ్వకూడదు విద్యార్థులనుతల్లిదండ్రులను పట్టిపీడించే విద్యాసంస్థల చైర్మన్ లకు ఎలాంటి పదవి ఇచ్చినా ఆ పార్టీకే నష్టం ఇలాంటి వారిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని బీసీ సంఘాల పక్షానకోరుతున్నాం. గతంలో ఎలక్షన్లో పోటీ చేసిన అనంతరం ఆ యొక్క ఖర్చును విద్యార్థులను తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టుకుంటూ ఏకంగా వేలాది రూపాయల ఫీజులను పెంచడం జరిగింది ఇలా తల్లిదండ్రులను విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న ఈ విద్యా సంస్థలయాజమాన్యంపైవిద్యార్థులు తల్లిదండ్రులు తిరగబడాలని సమావేశం కోరింది అలాగే కేంద్ర ప్రభుత్వంపై విమర్శ చేసిన ఈ అధికార పార్టీకి చెందిన విద్యా సంస్థల చైర్మన్ యొక్క పాఠశాలల ఫీజులపై కళాశాల ఫీజులపై అక్రమ వసూళ్లపై కేంద్ర మంత్రులు దృష్టి పెట్టాలని సమావేశం కోరింది. ఈ అధికార పార్టీకి చెందిన విద్యా సంస్థల చైర్మన్ ప్రభుత్వాహనాన్ని ఉపయోగించుకొని తన భవన నిర్మాణానికి నిర్మాణ సామగ్రిని తెచ్చుకున్న విషయం బహిరంగమైంది దీనిపై ఎలాంటి విచారణ జరగలేదు. అలాగే ఈ విద్యాసంస్థలకు సంబంధించిన దానిపై త్వరలో ఇన్కమ్ టాక్స్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నాం పేద విద్యార్థుల సొమ్మును పేద విద్యార్థులకు అందించేంతవరకు బలహీన వర్గాలను కలుపుకొని ఉద్యమిస్తామని సమావేశం హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల నాయకులు ఎడ్ల సురేందర్ , దుప్పటపల్లి మురళి , వాయిల రాజ్ కుమార్ , చింటూ పటేల్ పోకల.విజయ్, సాయి కుమార్, చిట్టీమల్ల సాగర్, నరేష్, పూజిత,సరిత, లావణ్య, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి నూతన సీఐ జలంధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగాకలిసిన బీఆర్ఎస్ నేతలు



మేడిపల్లి,జూన్22(ప్రజాదర్బార్) : మల్కాజిగిరి కమీషనరేట్పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన డి.జలంధర్ రెడ్డిని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆద్వర్యంలో బీఆర్ఎస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ తమ శుభాకాంక్షలను తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతియుత వాతావరణాన్ని కొనసాగించడంలో సీఐ జలంధర్ రెడ్డి కీలక పాత్ర పోషించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూరి మహేష్,సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు నిర్మల, నాయకులు జావీద్ ఖాన్,ఆకుల మధుకర్,శ్యామల శ్రీనివాస్,జిలాని పాషా,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థుల పూర్తి ఫీజులు ప్రభుత్వమే అందించాలి

## - జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ - బీసీ సంఘం నాయకులు డిమాండ్



జూన్ 22 ప్రజా దర్బార్ నాగర్కర్నూల్.... టౌన్... న్యూస్... 2 తెలంగాణ రాష్ట్రంలో పేద మధ్య తరగతి పిల్లలు ప్రభుత్వం చదువులకు కుట్రలు చేయడం పట్ల ఎంతోమంది పేద బీసీ విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బీసీ కార్యాలయంలో నిర్వహించిన బీసీ నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాళ్ల నిరంజన్ మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల పిల్లలందరూ విద్యతోనే చైతన్యవంతులు అవుతారని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుని అవకాశం ఉంటుంది అని ఆనాటి ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి బీసీ విద్యార్థులు ఏ కోర్సు చదువుకున్న పూర్తి ఫీజు బాధ్యత ప్రభుత్వమే తీసుకునేది, నేడు దానికి భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను వంచించడం బాధాకరం గతంలో ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ ఇతర కోర్సులు చదువుకునే ప్రతి విద్యార్థికి ప్రభుత్వమే ఫీజు చెల్లించడంతో అనేకమంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి నేడు మంచి స్థాయిలో ఉన్న కుటుంబాలు ఉన్నాయి. నేడు తెలంగాణ రాష్ట్రంలో బలహీన వర్గాల పిల్లల చదువులు ఏ విధంగా మారాయి అంటే ఇంజనీరింగ చదవాలంటే కాలేజీ యాజమాన్యాలు డొనేషన్ల పేరుతో 10 నుండి 12 లక్షల రూపాయల వరకు వసూలు చేయడమే కాకుండాసంవత్సరానికి 3 లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ప్రభుత్వం వారిపై నేటికీ ఎ చదువుకునే పరిస్థితి పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు లేకపోవడంతో ఉన్నత చదువులు చదవలేక పోతున్నారు కూలీలుగా మారుతున్నారన్నారు విద్య అనేది ప్రతి పేదవాడి హక్కుగా గతంలో ఉండేది అని, నేడు మాత్రం విద్య ఒక పేద వాడి చదువుగా మాత్రమే తెలంగాణ రాష్ట్రంలో మారి పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద వర్గాల అభ్యున్నతికి విద్య తోడ్పడుతుంది. ఆ విద్య ఇప్పుడు వ్యాపారంగా మారి లక్షల రూపాయలు పలుకుతుండడంతో పేద మధ్య తరగతి పిల్లలు చదువుకోలేకపోతున్నారు. విద్యను వ్యాపారంగా చేస్తున్న వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని పేదవర్గాలు చదువుకునే చదువుకు ప్రభుత్వమే పూర్తి ఫీజులు చెల్లిస్తే ఎంతోమంది పిల్లలు ప్రయోజకులు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, నిరంజన్ యాదవ్, గంగోజి, నిరంజన్, నేష లక్ష్మయ్య తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలి





ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 22(ప్రజా దర్బార్): ఆధునిక పద్ధతులు, వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించి, వ్యవసాయ రంగంలో మరింత ముందడుగు వేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు. భైంసా లోని ఐకెపి కార్యాలయంలో కుభీర్, భైంసా, ముధోల్ మండలాల కు చెందిన మహిళ రైతులకు 670 బస్తాలను 100% సబ్సిడీపై పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నూనె దినుసులను (పంటలను ) ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. న్యామో ఆయిల్ సీడ్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వం రాయితీలు అందిస్తుందన్నారు. మహిళలు సంఘాలుగా ఏర్పడి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక పురోగతి సాధించాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో ముందు ఉంచేలా ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. గ్రామ గ్రామాన మహిళా సమైక్య సంఘ భవనాలు నిర్మిస్తున్నామంటే అది కేంద్ర ప్రభుత్వం నిధులే అని తెలియజేశారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కు సంఘ సభ్యులు ఘనంగా స్వాగతించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్, ఆత్మ చైర్మన్ సిద్ధం వార్ వివేక్,దేగాం, తిమ్మాపూర్ సర్పంచ్ లు సిరం సుష్మ రెడ్డి, సంజీవ్ ఐకెపి డిపిఎంశోభారాణి, విజయలక్ష్మి,మండల వ్యవసాయ అధికారి గణేష్,ఏపీఎం రమేష్, సీసీలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Tuesday, June, 23, 2026

# మెదక్ జిల్లా టూరిజం హబ్ గా తీర్చిదిద్దేలా ప్రభుత్వం పటిష్ట ప్రణాళిక..

**- జిల్లాలో వివిధ పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి 2.5 కోట్ల రూపాయలు కేటాయింపు..**

**- మెదక్ ఖిల్లాకు తక్షణ అవసరాల కోసం 57 లక్షలు మంజూరు.. - టూరిజం శాఖ ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్..**







**మెదక్ జిల్లా ప్రతినిధి, జూన్ 22: (ప్రజా దర్బార్)**మెదక్ జిల్లాలో 99 రోజుల ప్రగతి ప్రణాళిక జయకేతనం టూరిజం శాఖ ప్రధాన కార్యదర్శి ,మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి వాణి ప్రసాద్ జిల్లాలో ప్రజా పాలన విజయవంతంప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికతోప్రజల జీవితాల్లో గణనీయ మార్పు.ప్రజా ప్రతినిధులు అధికారుల సమన్వయంతో సక్సెస్ ఫుల్ మెదక్ జిల్లా ఖిల్లా ను పరిశీలించిన టూరిజం శాఖ ప్రత్యేక కార్యదర్శి వాణి ప్రసాద్సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం లో భాగంగా మెదక్ జిల్లా సమీక్షా సమావేశం మెదక్ ఖిల్లా పై నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం శాఖ కార్యదర్శి వాణి ప్రసాద్, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.మెదక్ కిలకోటను సందర్శించిన టూరిజం ప్రజా ప్రధాన కార్యదర్శి గారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టూరిజం అభివృద్ధి ప్రణాళిక సుదీర్ఘంగా వివరించడం జరిగింది.ఈ సందర్భంగా టూరిజం శాఖ కార్యదర్శి వాణి ప్రసాద్ మాట్లాడుతూ.99 రోజులు 10 ప్రధాన అంశాల తో ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధి ,గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు విజయవంతమైన కార్యాచరణపారదర్శక పరిపాలన వేగవంతమైన సేవలు.. సుస్థిర అభివృద్ధికి నూతన దిశగామెదక్ జిల్లా ముందు వరుసలో ఉంటుందన్నారు. 99 రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మెదక్ జిల్లాలో చారిత్రాత్మకంగా నిలిచిందన్నారు. ప్రజల జీవితాల్లో పెను మార్పులను తీసుకువచ్చిందని కొనియాడారు . గ్రామ గ్రామాన వార్డు మెంబర్ నుంచి శాసనసభ్యులు, మంత్రుల వరకు.. మరోపక్క పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్ వరకు.. అందర్నీ భాగస్వామ్యం చేసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక. ఇంతకు మునుపెన్నడూ జరగని విధంగా ఈ కార్యక్రమం 99 రోజులపాటు మెదక్ జిల్లాలో నిరాటకంగా జరగడం విశేషంగా . అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ అయ్యేలా చేసిందని వెల్లడించారు.. నియోజకవర్గాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముందు ఉంచింది. మెదక్ జిల్లా ఆదర్శంగా నిలిచిందన్నారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రజల సహకారంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక దిగ్విజయంగా పూర్తయింది. అని వెల్లడించారు. మెదక్ జిల్లా పర్యాటక రంగం అభివృద్ధి దిశగా ముందుకు పోతుందని పర్యాటకులు ఆకర్షించే విధంగా ఖిలాను అభివృద్ధి చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వానికి నివేదికలు సమర్పించి తద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.లిమెదక్ ఖిల్లా జిల్లాకు గర్వకారణం అని అన్నారులిఖిల్లాలో వారసత్వ,సాంస్కృతిక అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నామని,మెదక్ జిల్లాలో పర్యాటక అభివృద్ధికి పెద్ద పీట వేస్తామన్నారు.మెదక్ ఖిల్లా ను మరింత ప్రాచర్యంలోకి తెస్తామన్నారు. మెదక్ ఖిల్లాపై నిరంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు చేపడతామన్నారు. ఖిల్లా పై బాల బాలికలను ఆకర్షించేలా ప్రత్యేక కార్యక్రమాల రూపొందిం చాలన్నారు. జిల్లాలో వివిధ పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి 2.5 కోట్ల రూపాయలు కేటాయించామని, అవి టెండర్ స్టేజీలో ఉన్నాయన్నారు. మెదక్ ఖిల్లాకు తక్షణ అవసరాల కోసం 57 లక్షలు మంజూరు చేశామన్నారు.లిజిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ మాట్లాడుతూలి మెదక్ జిల్లా పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ఇందులో భాగంగా టూరిజం ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ ఖిలాకోటను సందర్శించడం శుభపరిణామం అన్నారు. భవిష్యత్తులో మెదక్ పర్యాటక ప్రాంత సర్వాంగ సుందరంగా తయారు కాబోతుందని వివరించారు. ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక జిల్లాలో అధికారుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించామని ఈ సందర్భంగా వెల్లడించారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆలైవ్ అరైవ్ కార్యక్రమాలు నిర్వహించామని, మూడు కంటి పరీక్షల క్యాంపులు, నాలుగు హెల్మెట్ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించమన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాజులపల్లిలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం









**దౌల్తాబాద్, జూన్ 22 (ప్రజాదర్బార్)** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలోని ఉపాధి హామీ పథకం నిధులతో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో రహదారులు, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే కాలనీవాసులకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజా రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, సర్పంచులు ముచ్చమర్రి అనురాధ రమేష్, బండారు లాలూ, సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాసరావు, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, మండల ప్రధాన కార్యదర్శి జనగామ మల్లారెడ్డి, ఉప సర్పంచులు ప్రేమ్ కుమార్, ఆది బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధిక నిధులు రాష్ట్రమంత్రి లక్ష్మణ్ కుమార్**






**పెగడపల్లి /జగిత్యాల/ జూన్ 22 ప్రజా దర్బార్ :** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి ప్రజల అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. పెగడపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 68 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చిక్కులు, 9 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు సేవ చేయడం తన ప్రధాన బాధ్యత అని, పేద ప్రజల జీవితాల్లో ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబం కలగంటున్నా సొంతింటి స్వప్నాని సహకారం చేయడమే తన లక్ష్యమని అందులో భాగంగా అర్హులైన నిరుపేదలకు జూలై నెల నాటికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రవాణా సౌకర్యాలు కోసం పెడగపెల్లి మండలానికి 2.51 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ నిధులతో గ్రామాల మధ్య రోడ్ల నిర్మాణం మరమ్మతులు చేపట్టి ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తామని చెప్పారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని రైతులకు నేటి ఇబ్బందులు లేకుండా చేసి వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు సాగునీటి వసతుల విస్తరణలో పెగడపల్లి మండలాన్ని సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, మండల అధ్యక్షులు కడారి తిరుపతి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఓరుగల అరుణ -శ్రీనివాస్, సర్పంచులు వెల్మ బలరాం రెడ్డి, మోకినపల్లి గోపాల్, డైరెక్టర్లు విజయభాస్కర్, కిషన్, మహేష్,మల్లయ్య, అంజి నాయక్,ఉపసర్పంచ్ లు ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, కుంచె రాజేందర్ మండల నాయకులు బండారి శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, పూసల తిరుపతి, తడగొండ రాజు, ఆకుల విష్ణు, సుధాకర్ రెడ్డి, తడగొండ తిరుపతి, తౌటు గంగాధర్, సతీష్ గౌడ్, రమేష్ గౌడ్, దప్పు నరసయ్య, నీరటి రాజ్ కుమార్, రాజేందర్, పుల్కం జలపతి, వెంకటరమణ, మల్లేశం, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్, మాజీ ఎంపీటీసీ అంజయ్య,అధికారులు ఎంపీడీవో ప్రేమ్ సాగర్, ఎం పి ఓ శశి కుమార్ రెడ్డి,నాయబ్ తహసిల్దార్, ఆర్ ఐ శ్రీనివాస్, జమున సంబంధిత అధికారులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలువ ఆక్రమణలపై అధికారుల ఉక్కుపాదం

**- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని అక్రమ నిర్మాణాలు నేలమట్టం - చెరువులు,కుంటలు,ప్రభుత్వ భూముల కబ్జాలను ఉపేక్షించం:తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి - మంచిరేవుల సర్వే నంబర్లు 327, 328, 329లో భారీ కూల్చివేతలు**






**గండిపేట్,జూన్ 22(ప్రజాదర్బార్)**గండిపేట్ చెరువు ప్రధాన వరద కాలువ పరిధిలోని ఎఫ్‌టీఎల్,బఫర్ జోన్‌లో అక్రమంగా నిర్మించిన కట్టడాలపై రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపారు.మంచిరేవుల గ్రామ పరిధిలోని మచిలేశ్వర స్వామి దేవాలయానికి చెందిన సర్వే నంబర్లు 327,328, 329లో వెలసిన అక్రమ నిర్మాణాలను భారీ యంత్రాలతో సోమవారం భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు.వరద కాలువ సహజ ప్రవాహానికి ఆటంకం కలిగించేలా నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించిన అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి చర్యలు చేపట్టారు.మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ లో భాగంగా అలాగే వర్షాకాలంలో ముంపు ప్రమాదాన్ని నివారించేందుకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ ప్రాంతాలను ఆక్రమణల నుంచి విముక్తం చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులు,కుంటలు,కాలువలు,ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించబోమన్నారు.ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజా ఆస్తుల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.వరద నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించే ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించి మరిన్ని చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

## అంజని చెట్టినాడు ఫ్యాక్టరీ స్కూల్ విద్యార్థుల అధిక ఫీజు వసూళ్ల పై ప్రజావాణిలో ఫిర్యాదు

**- పేద విద్యార్థులకు అందని ఉచిత విద్య**





**చింతలపాలెం ప్రజా దర్బార్** చింతలపాలెం మండల పరిధిలోని అంజని చెట్టినాడు సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఆధ్వర్యంలో నడుపుతున్న శ్రీమతి సీత మెమోరియల్ స్కూల్ విద్యార్థులు తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ, పేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్నామని గొప్పగా చెప్పుకోవడం జరుగుతుంది. ఇవి మాటలకే తప్ప ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదు. విద్యార్థులకు ఫీజు కడితేనే బుక్స్ ఇస్తామని బెదిరిస్తు, స్కూల్లో భారీగా పెంచిన స్కూల్ ఫీజు,బస్సు ఫీజు, బుక్స్ ఫీజు,అడ్మిషన్ ఫీజుల దోపిడీని అరికట్టాలని ఫ్యాక్టరీ యాజమాన్యం స్కూల్ స్థాపించినప్పుడు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలకు స్కూల్ ఫీజులు విషయంలో ఏదైతే హామీ ఇచ్చారో అవి అమలు చేయాలని అధిక ఫీజుల దోపిడిని అరికట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ప్రజావాణి కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.స్పందించిన జాయింట్ కలెక్టర్ సూర్యాపేట డీఈవో ఖ. అశోక్ కి అప్పజెప్పడం జరిగింది. డీఈవో సానుకూలంగా స్పందించి చింతలపాలెం మండల ఎంఈఓ శ్రీనివాస్ గారికి ఫోన్ చేసి స్కూల్ అధిక ఫీజులకు సంబంధించి విచారణ చేసి పూర్తి రిపోర్ట్ కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మోర్తాల నాగిరెడ్డి రుద్రపంగు రమేష్. మల్ రెడ్డి సైదిరెడ్డి పాల్గొన్నారు.

## కోత్వాల్‌గూడలో దేవాలయ భూమిపై వివాదం

**- ఆక్రమణల ఆరోపణలపై గ్రామస్తుల ఆందోళన - స్థలాన్ని పరిశీలించిన బీజేపీ నేత తోకల శ్రీనివాస్ రెడ్డి - రెవెన్యూ,ఎండోమెంట్ శాఖల జోక్యానికి డిమాండ్**






**మైలార్దేవపల్లి,జూన్ 22(ప్రజాదర్బార్)**శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్‌గూడ గ్రామంలో దేవాలయ భూమిపై ఆక్రమణల ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.గ్రామానికి చెందిన కొందరు స్థానికులు ఆలయ భూమి కబ్జాకు గురవుతోందంటూ ఆందోళన వ్యక్తం చేస్తూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.దీంతో సోమవారం గ్రామాన్ని సందర్శించిన శ్రీనివాస్ రెడ్డి,గ్రామస్తులతో కలిసి వివాదాస్పద స్థలాన్ని పరిశీలించారు.సర్వే నంబర్ 128లో ఉన్న సుమారు 1 ఎకరం 16 గుంటల భూమి శ్రీ కట్టమైసమ్మ దేవాలయానికి చెందినదిగా గ్రామ పెద్దలు చెబుతున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేవాలయ భూములపై వస్తున్న ఆక్రమణల ఆరోపణలను రెవెన్యూ,దేవాదాయ శాఖలు సంయుక్తంగా విచారించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు.ఆలయ ఆస్తుల పరిరక్షణలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని,భూమి యాజమాన్యానికి సంబంధించిన పాత రికార్డులు,రెవెన్యూ పత్రాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ వ్యవహారంపై అధికారులు స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని గ్రామస్తులతో పాటు శ్రీనివాస్ రెడ్డి కోరారు.



## నేటి నుంచి రైతు వేదికలలో విత్తన మేళా ఏవో శ్రీకాంత్

**పెగడపల్లి /జగిత్యాల/ జూన్ 22 ప్రజా దర్బార్ :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో గల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు విత్తనమేళా కార్యక్రమాన్నివారం రోజులపాటు నిర్వహిస్తామని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన7 రకాల సన్న వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచబడును. అదనంగా నానో ఎరువులు కూడా అందుబాటులో ఉంటాయి అన్ని ఎరువులు మరియు విత్తనాల డీలర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియం చేసుకొని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులను పొందవలసిందిగా విజ్ఞప్తి చేశారు.



# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సహకరించాలి - కలెక్టర్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి జూన్ 22 (ప్రజాదర్బార్)** రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో "ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ"(సర్) కార్యక్రమం ద్వారా పారదర్శక ఓటరు జాబితాను రూపొందించేందుకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఐఏఎస్ కోరారు.సోమవారం "సర్ " పై తన చాంబర్లో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 25 నుండి జూలై 24 వరకు బిఎల్ఓ లు ఇంటింటిని సందర్శిస్తున్నారని, ఇందులో భాగంగా ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫామ్స్ ఇవ్వడం జరుగుతుందని,ఈ కార్యక్రమం సవ్యంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.ఈ విషయంలో బిఎల్ఓ లకు బిఎల్ఏలు పూర్తి సహకారం అందించాలని చెప్పారు.జిల్లాలో ఓటర్ల మ్యాపింగ్ తర్వాత 1316063 మంది ఓటర్లను మ్యాపింగ్ చేసినట్లు ఆయన వెల్లడించారు. బి ఎల్ వో లు ఇంటింటి సందర్శన సందర్భంగా ప్రతి ఓటర్ కు రెండు ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వడం జరుగుతుందని, ఒకటి బిఎల్ఓ దగ్గర ఉంటుందని, మరొకటి ఓటర్ కు ఇస్తారని, ఓటర్లు ప్రత్యక్షంగా ఎన్యూమరేషన్ ఫామ్ లో వివరాలను ఇవ్వలేకపోతే ఓటర్ పోర్టల్ ద్వారా కూడా వివరాలను సమర్పించవచ్చని కలెక్టర్ వెల్లడించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారం తీసుకో లేకపోయినా, లేదా సమర్పించలేకపోయినా పొరపాటున లెక్కించకపోయిన, లేదా జాబితాలోకి రాకపోయినా గుర్తించి వారు జాబితాలో నమోదయ్యేలా సహకరించాలని కోరారు. ప్రత్యేకించి బిఎల్వోలు, బిఎల్ఓ సూపర్వైజర్లు, నియమించ బడిన అధికారులు నెల రోజులపాటు క్షేత్రస్థాయిలోనే ఉంటారని, వారికి సమాచారం అందించాలని చెప్పారు. సర్ లో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు, అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలు ,మండల తహసిల్దార్ కార్యాలయాల్లో కూడా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.అర్హత ఉన్న ప్రతి ఓటరు జాబితాలో ఉండాలని , అదేవిధంగా అనర్హులు జాబితాలోకి రాకూడదని ఆయన



వెల్లడించారు.ఓటర్లందరూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వచ్చే బీఎల్ఓ లకు పూర్తి సమాచారాన్ని ఫామ్ ద్వారా అందించాలని, ఈ విషయంపై విస్తృత ప్రచారం కల్పించాలని ఆయన కోరారు. బిఎల్ఎలు వారికి జారీ చేసిన గుర్తింపు కార్డులను ధరించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,బీఎస్పీ నుండి భాషపాక శివ, బిజెపి నుండి పి. లింగస్వామి, సిపిఐ నుండి నర్సిరెడ్డి ,బిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, ఏఏపి పార్టీ తరపున అద్దంకి రవి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



**మాడ్గుల జూన్22(ప్రజాదర్బార్)** మాడ్గుల మండలం లోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో పల్లేటి కృష్ణయ్య,, బైకని బుచ్చయ్య ల అకాల మరణం వార్త తెలుసుకొని ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసి వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు, తెలంగాణ బ్లాక్ పైల్స్ అధ్యక్షుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవిందు శ్రీధర్ ఒక్కొక్కరికి 2000 రూపాయలు మొత్తం10000 రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ పల్లేటి పద్మ యాదయ్య, బిఆర్ఎస్ నాయకుడు గ్రామ వార్డ్ మెంబెర్ పులికంటి శ్రీనివాస్, గుండాల మల్లేష్, తోట పాపయ్య, పల్లేటి యాదయ్య, పులికంటి శ్రీనివాస్, పల్లేటి నర్సింహా, అవేర్ యాదయ్య, పల్లేటి జంగయ్య, పల్లేటి రాములు, పులికంటి యాదయ్య, పల్లేటి నర్సింహా, పల్లేటి శేఖర్, పల్లేటి సాయిలు, పల్లేటి నర్సింహా, పులికంటి యాదయ్య, పల్లేటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై రామారెడ్డి మండలంలో యువకుడు ఆత్మహత్య: భార్య వియోగం తట్టుకోలేకేనా?

**రామారెడ్డి,22 జూన్, ( ప్రజాదర్బార్ )** :మద్యం మహమ్మారి ఒక పచ్చని సంసారంలో నిప్పులు పోసింది. కంటికి రెప్పలా కాపాడు కోవాల్సిన భార్య అనారోగ్యంతో దూరమవ్వడం, దానికి తోడు మద్యం మత్తులో మునిగిపోవడంతో ఒక యువకుడు దారుణమైన స్థితిలో ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన స్థానికంగా కలకలం రేపింది. రామారెడ్డి మండలం విస్సన్న గ్రామంలో చేతులు కోసుకుని, మెడకు తాడు బిగించుకుని ప్రాణాలు తీసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.గత కొంతకాలంగా హింసాత్మక ప్రవర్తన స్థానిక వివరాల ప్రకారం... విస్సన్న గ్రామానికి చెందిన సిద్ధం రమేష్ అనే యువకుడు గత కొంతకాలంగా మద్యానికి పూర్తిగా బానిసయ్యాడు. చిన్న చిన్న విషయాలకే తీవ్ర ఆగ్రహానికి లోనవుతూ, కళ్ళు సీసాలను పగలగొట్టి తన చేతులు, ఛాతి, ముఖంపై ఇష్టం వచ్చినట్లు కోసుకుంటూ పిచ్చిగా ప్రవర్తించేవాడు. కాగా, గత రెండు నెలల క్రితం అతని భార్య నవ్య అనారోగ్య కారణాలతో మృతి చెందింది. భార్య మరణాన్ని తట్టుకోలేకపోయిన రమేష్, అప్పటినుంచి పూర్తిగా ఇంటికే పరిమితమై రాత్రింబవళ్లు కల్లు తాగుతూ కాలం వెళ్లదీస్తున్నాడు."నేను చచ్చిపోతాను..." అంటూ తల్లితో మాటలు ఈ క్రమంలోనే నిన్న (ఆదివారం) రాత్రి దాదాపు 8 గంటల సమయంలో రమేష్ ఇంట్లో కల్లు తాగుతూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. తన తల్లితో మాట్లాడుతూ... "నేను చచ్చిపోతాను, అందరూ మంచిగా ఉండండి. అందరినీ అడిగినట్లు చెప్పు" అని అన్నాడు. అనంతరం చికెన్ తీసుకురావాలంటూ తల్లిని బలవంతంగా ఇంట్లో నుంచి బయటకు పంపించే శాడు. కొడుకు ప్రవర్తనతో ఆందోళన చెందిన తల్లి, రాత్రి ఇంటి బయటే పడుకుంది. అర్ధరాత్రి 12 గంటల సమయంలో కొడుకుకు నచ్చజెబుదామని లోపలికి వెళ్లగా, అతను వినకుండా ఆమెను మళ్లీ బయటకు గెంటేశాడు.ఉదయం చూసేసరికి మృత దేహమై..సోమవారం ఉదయం 9 గంటల సమ యంలో తల్లి నిద్రలేచి ఇంట్లోకి వెళ్లి చూడగా, అక్కడ కనిపించిన దృశ్యానికి ఆమె గుండె పగిలి పోయింది. రమేష్ మద్యం మత్తులో తన కుడి, ఎడమ చేతులను బలంగా కోసుకున్నాడు. అంతే కాకుండా, తీవ్ర నిర్ణయం తీసుకుంటూ తన మెడ చుట్టూ మసాలా దారాన్ని గట్టిగా చుట్టుకుని, దాని పై నలుపు, ఎరుపు రంగు ప్లాస్టర్లు వేసుకున్నా డు. దీంతో ఊపిరాడక విస్సన్న గ్రామంలోని తన నివా సంలోనే అక్కడికక్కడే



ప్రాణాలు విడిచాడు.ఎవరి పై అనుమానాలు లేవు..కుమారుడి మృత దేహాన్ని చూసి తల్లడిల్లిపోయిన తల్లి, వెంటనే ఈ విషయా న్ని తన కులస్థులైన కొక్కొండ రాజేందర్, సిద్ధం నరేష్‌లకు సమాచారం అందించింది. తన కుమా రుడి మరణంపై తనకు ఎవరిపైనా ఎలాంటి అను మానాలు లేవని, మద్యం మత్తులోనే అతను ఈ దారుణానికి ఒడిగట్టాడని తల్లి కన్నీరు మున్నీరు గా విలపించింది. స్థానిక పోలీసులు ఈ ఘట నపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నా రు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్



**మెట్ పల్లి టౌన్ జూన్ 22 (ప్రజా దర్బార్)** జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం జగ్గసాగర్ ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ పుల్ల జగన్ ఆధ్వర్యములో విద్య ర్థులకు సామూహిక విద్యాబ్యాసం చేపట్టారు ప్రభుత్వం అందించే ఉచిత పుస్తకాలు దుస్తులు మధ్యాహ్న భోజనం సద్వినయోగం చేసుకోవాలని పిల్లల తల్లితండ్రులకు సూచించారు అనంతరం పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు ఈ కార్యక్రమములో ఎవీ సుజాత ఉపాధ్యాయులు లక్ష్మన్ మధుర తేజ లక్ష్మి పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు

## కాసరబాద గ్రామంలో లో వైభవంగా నాభిశిల బొడ్రాయి, శ్రీ సీతారామస్వామి, లక్ష్మీ తిరుపతమ్మ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

### - హాజరైన ఏఐసీసీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**సూర్యాపేట, ప్రజాదర్బార్ ప్రతినిధి (రూరల్):** మండలంలోని కాసరబాద గ్రామంలో లో వైభవంగా నాభిశిల బొడ్రాయి, శ్రీ సీతారామస్వామి, లక్ష్మీ తిరుపతమ్మ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు ముఖ్య అతిధులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మూడు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించిన పూజలు సోమవారం పూర్ణాహుతి తో ముగిశాయి. పూర్ణాహుతి కార్యక్రమంలో రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామదేవతల ఆశీస్సులతో గ్రామాలు సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పేద ప్రజలకు విద్య, వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అవసరమైన ప్రతి సందర్భంలో ప్రజలకు



అండగా నిలుస్తూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.కాసరబాద గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు రహదారుల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామప్రజలు ఐకమత్యంతో ఉంటూ గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నివారణపై అవగాహన

**కొండపాక (ప్రజాదర్బార్) జూన్ 22:**విద్యార్థులే దేశ భవిష్యత్తు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని దుద్దెడ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు పోలీసుల అవగాహన కార్యక్రమం లో భాగంగా దుద్దెడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్)లో విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించేందుకు యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శ్రీ వాసుదేవ్ రావు, ఎస్ఐలు మల్లేశం, మహేష్ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ వాసుదేవ్ రావు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన వ్యసనాలని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి, మంచి లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటి సాధన కోసం కృషి చేయాలని సూచించారు. కొంతమంది అసాంఘిక వ్యక్తులు యువతను మాదకద్రవ్యాల వైపు ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి వారి మాటలకు లోనుకాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా మాదకద్రవ్యాలను విక్రయిస్తున్నట్లు లేదా వినియోగిస్తున్నట్లు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలతో పాటు



కుటుంబ, సామాజిక మరియు ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు.ఎస్ఐలు మల్లేశం, మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు విద్యా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. స్నేహితుల ఒత్తిడి లేదా ఆసక్తి కారణంగా ఎలాంటి మత్తు పదార్థాలను ఉపయోగించరాదని, జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పూడూరు జడ్పీహెచ్ఎస్‌ను సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు సిక్తా పట్నాయక్



**పూడూరు, /జగిత్యాల/ జూన్ 22: (ప్రజా దర్బార్)** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా మే 11 నుంచి 17 వరకు నిర్వహించిన ఎడ్యుకేషన్ వీక్ కార్యక్రమాలను పరిశీలించేందుకు రాష్ట్ర పరిశీలకులు, ఫైనాన్స్ శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్ పూడూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి, ఎంపీడీవో, తహసీల్దార్ తదితర అధికారులు పాల్గొన్నారు. పాఠశాలలో నిర్వహించిన విద్యా కార్యక్రమాలను పరిశీలించిన పరిశీలకులు, పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి



వారి అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు. కార్యక్రమాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్‌ను పరిశీలించి అభినందించారు. అనంతరం వంటగది, పాఠశాల రికార్డులను తనిఖీ చేసి నిర్వహణపై ప్రశంసలు కురిపించారు.ఈ సందర్భంగా రాష్ట్ర పరిశీలకులు, జిల్లా కలెక్టర్ కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ కడారి మల్లేశం, ఉపసర్పంచ్ ఎడుమల్లపల్లి సంతోష్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# భూ మాఫియా బెదిరింపులు భరించలేకపోతున్నా..!

### - న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యం:బిల్డర్ రాజశేఖర్ రెడ్డి

### - స్థానిక ప్రజాప్రతినిధి,కొందరు పోలీసు అధికారులు - వేధింపులపై సంచలన ఆరోపణలు -

### సికిందర్‌గూడ భూ వివాదంపై సమగ్ర విచారణకు డిమాండ్

**గండిపేట్,జూన్ 22(ప్రజాదర్బార్)**రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బండ్లగూడ జాగిర్ డివిజన్ పరిధిలో మరో భూ వివాదం తెరపైకి వచ్చింది. సికిందర్‌గూడలో తాను చట్టబద్ధంగా కొనుగోలు చేసిన స్థలంలో నిర్మాణాలు చేపడుతుండగా స్థానిక ప్రజాప్రతినిధి మాజీ వార్డు సభ్యుడు నాగుల నరేందర్,కొందరు పోలీసు అధికారులు, జీహెచ్ఎంసీ సిబ్బంది తనను వేధింపులకు గురిచేస్తున్నారని ఎమ్మార్ డెవలపర్స్,బిల్డర్ రాజశేఖర్ రెడ్డి ఆరోపించారు.సోమవారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...జాగిర్ లోని కిందర్‌గూడ సర్వే నంబర్ 1/పీ పరిధిలోని ప్లాట్ నంబర్లు 40,41లో ఉన్న 400 గజాల స్థలాన్ని 2025లో చట్టబద్ధ పత్రాలతో కొనుగోలు చేసినట్లు తెలిపారు.కొనుగోలు సమయంలో ఓ పోలీసు అధికారికి సుమారు రూ.18 లక్షల రూపాయలను కూడా ముట్ట చెప్పానని చెప్పుకొచ్చారు.స్థలం కొనుగోలుకు ముందు న్యాయ నిపుణుల ద్వారా పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి, అనంతరం జీహెచ్ఎంసీ నుంచి అనుమతులు పొంది జీ ప్లస్ వన్ భవన నిర్మాణం ప్రారంభించినట్లు చెప్పారు.అయితే నిర్మాణ పనులు ప్రారంభమైన తర్వాత కొందరు వ్యక్తులు ఫోర్జరీ పత్రాల పేరుతో వివాదాలు సృష్టిస్తూ ఒత్తిళ్లు తెస్తున్నారని ఆరోపించారు.

సమస్య పరిష్కారం పేరుతో భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసినట్లు కూడా పేర్కొన్నారు.అన్ని అనుమతులు ఉన్నప్పటికీ వివిధ శాఖల పేర్లు చెబుతూ నిర్మాణాలను అడ్డుకోవడం వెనుక పెద్ద కుట్ర ఉందని ఆయన ఆరోపించారు.

# నిద్రిస్తున్న వ్యక్తిపై పడిపోయిన డీసీఎం

**వేములపల్లి జూన్ 22 ప్రజా దర్బార్ :-** అతివేగంతో కరెంటు పోలును ఢీ కొట్టి గాల్లోకి ఎగిరి ఆరుబయట నిద్రిస్తున్న వ్యక్తిపై పడడంతో అక్కడికక్కడే వ్యక్తి మృతి చెందిన సంఘటన వేములపల్లి మండలం బుగ్గబాయిగూడెం గ్రామంలో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలేబోయిన వెంకన్న యాదవ్ (49 ) తన ఇంటి ముందు నిద్రిస్తున్న సమయంలో సోమవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో హైదరాబాదు




నుండి ఆంధ్ర వైపు వెళుతున్న డిసిఎం కంటైనర్ అతివేగంతో వచ్చి నార్కట్పల్లి అద్దంకి రహదారి ప్రక్కన ఉన్న సిమెంటు కరెంటు పోలును ఢీకొట్టడంతో అమాంతం గాల్లోకి ఎగిరిన కంటైనర్ ఆరుబయట నిద్రిస్తున్న వెంకన్నపై పడిందన్నారు. ఈ ప్రమాదంలో వెంకన్న కడుపు భాగం తల భాగం నుజ్జు నుజ్జు కావడంతో అక్కడికక్కడే ప్రాణాలను వదిలారు అన్నారు. మృతుడి భార్య పూలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా దావకానకు తరలించామని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

# వ్యవసాయ మోటార్ల కేబుల్ వైర్లే దొంగల టార్గెట్...!

### - కొమురవెల్లిలో ఇప్పటికీ మూడుసార్లు దొంగల బీభత్సం





**కొమురవెల్లి జూన్ 22 (ప్రజాదర్బార్):**మండలంలోని కిష్టంపేటగ్రామ శివారులో వ్యవసాయ బావుల వద్ద మోటార్ల కేబుల్ వైర్లను ఎత్తుకెళ్లి దొంగలు బీభత్సం సృష్టించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కొమురవెల్లి మండల కేంద్రంతో పాటు కిష్టంపేట గౌరయపల్లి గ్రామాలకు చెందిన సుమారు 17 మంది రైతుల బోరు , బావుల మోటార్ల కేబుల్ వైర్లను కట్ చేసుకుని ఎత్తుకెళ్లారనీ తెలిపారు. ఈ నెలలో మూడుసార్లు మోటార్ల కేబుల్ వైర్లను దొంగలించారని తెలిపారు. వరుస దొంగతనాలు జరుగుతున్నాయని స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం కిష్టంపేటకు చెందిన బొంగు శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ సీజన్లో ఇలాంటి ఘటనలు జరగడం వల్ల పొలం పనులకు అంతరాయం కలుగుతుందని, విలువైన కేబుల్ వైర్లను తిరిగి అమర్చుకోవాలంటే ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని తెలిపారు. వెంటనే దొంగతనాలకు పాల్పడుతున్న వారిని పట్టుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

# శాఖల వారీగా ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష చేయాలి- జిల్లా కలెక్టర్







**నల్లగొండ జిల్లా ప్రతినిధి జూన్ 22 (ప్రజాదర్బార్)** ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్ ) లో భాగంగా బిఎల్ఓ, బిఎల్ఓ సూపర్వైజర్లుగా నియమించబడిన వారు తప్పనిసరిగా విధులకు హాజరయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఐఏఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులను బిఎల్ఓ, బిఎల్ఓ సూపర్వైజర్ తోపాటు, కొంతమంది అధికారులను కూడా ఓటరు జాబితా సమగ్ర సవరణకు నియమించడం జరిగిందని, వీరందరూ తప్పనిసరిగా ఎన్నికల విధులలో పాల్గొనాలని,ఎవరికి విధుల నుండి మినహాయింపు ఉండదని ఆదేశించారు.ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాల పై సమీక్షించేందుకుగాను ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి, ఐఏఎస్ అధికారి గౌరవ్ ఉప్పల్ ఈనెల 24న జిల్లాకు రానున్నారని, అందువల్ల ప్రజా పాలనకు సంబంధించి అధికారులందరూ అందుబాటులో ఉంటూ వారి శాఖ ద్వారా ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక లో చేపట్టిన కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నివేదిక సమర్పించాలన్నారు. అలాగే ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని, విజయ గాథలు సమర్పించాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు కూడా ఈ సమావేశానికి హాజరుకావాలని చెప్పారు.త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి హ్యాం రోడ్ల శంకుస్థాపన నిమిత్తం జిల్లాకు వచ్చే అవకాశం ఉన్నందున వివిధ శాఖల అధికారులు వారి శాఖకు సంబంధించిన నివేదికను వెంటనే సిపిఒ కు సమర్పించాలని, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను కూడా చేయాలని చెప్పారు.మండల ప్రత్యేక అధికారులు నెలాఖరు లోగా టూర్ డైరీలు సమర్పించాలని, హాస్టల్ల తనిఖీతో పాటు, ఆహార భద్రతపై ఏర్పాటు చేసిన కమిటీ సమావేశాల వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జెడ్పిసిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ రీమోడలింగ్ పనులు చేపట్టాలని వినతి



**అల్వాల్, జూన్ 22 (ప్రజాదర్బార్):** ఇందిరానగర్ మెయిన్ రోడ్ పనులు నిలిచిపోవడంతో డ్రైనేజీ రీమోడలింగ్ పనులు చేపట్టాలని, అలాగే చిత్తారయ్య కాలనీ డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించాలని బీఆర్ఎస్ నాయకుడు అనిల్ కిషోర్ గౌడ్ కోరారు. సోమవారం సైనిక్ పూరి లోని జలమండలి కార్యాలయంలో స్థానిక కాలనీవాసులతో జీఎం సునీల్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనంత్, భిక్షపతి, జేడీ నర్సింగ్, మోసిన్, తాజ్‌బాయి, భాస్కర్, కృష్ణారావు, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వెన్నరాజు..!

### - పట్టణ అధ్యక్షుడిగా వడ్డేపల్లి వెంకటరమణ..!



**హుస్నాబాద్, జూన్ 22 (ప్రజాదర్బార్)**హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వెన్న రాజు, హుస్నాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వడ్డేపల్లి వెంకటరమణలను టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. ఈ సందర్భంగా ఇద్దరు నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో లేని సమయంలో కూడా పార్టీ బలోపేతానికి వెన్న రాజు, వడ్డేపల్లి వెంకటరమణలు అంకితభావంతో పనిచేశారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వెన్న రాజు తన స్వగ్రామమైన మాలపల్లిలో తన సతీమణి వెన్న స్వర్ణలతను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టి గెలిపించుకున్నారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారు.మరోవైపు హుస్నాబాద్ మున్సిపల్- 2026 ఎన్నికల్లో వడ్డేపల్లి వెంకటరమణ కీలక పాత్ర పోషించారు. మున్సిపాలిటీలో 20 వార్డుల్లో 16 స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన చేసిన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం ఈ బాధ్యతలను అప్పగించినట్లు తెలుస్తోంది. వి.వెంకటరమణ, వెన్నరాజుల నియామకంపై హుస్నాబాద్ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, హుస్నాబాద్ మండల, పట్టణ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తూ హుస్నాబాద్ లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

# నెక్నాంపూర్‌లో లేఅవుట్ భూములపై కబ్జాల ఆరోపణలు


### - హైడ్రా ప్రజావాణిలో స్థానికుల ఫిర్యాదు
### - లేఅవుట్ హద్దులు గుర్తించి పార్కులు, రహదారులు పరిరక్షించాలని విజ్ఞప్తి




**గండిపేట,జూన్ 22(ప్రజాదర్బార్)**గండిపేట మండలం నెక్నాంపూర్ గ్రామంలోని సచివాలయం కాలనీ లేఅవుట్ భూములపై కబ్జాల ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ స్థానికులు హైడ్రా ప్రజావాణిని ఆశ్రయించారు.లేఅవుట్ హద్దులను అధికారికంగా నిర్ధారించి ప్రజా అవసరాలకు కేటాయించిన స్థలాలను పరిరక్షించాలని కోరారు.సోమవారం నిర్వహించిన హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కాలనీవాసులు ,లేఅవుట్‌లోని పార్కులు,రహదారులు,ఇతర సామూహిక స్థలాలను కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ఈ విషయమై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. అలాగే కాలనీలోని పాత ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్ స్థలాన్ని రక్షించి ప్రజా అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేఅవుట్ ప్రణాళిక ప్రకారం ప్రజా స్థలాలను కాపాడి అక్రమ ఆక్రమణలను అరికట్టాలని హైడ్రా అధికారులను విజ్ఞప్తి చేశారు.

# పాఠశాలలో నూతన టాయిలెట్లు, వాష్‌రూమ్‌లు ప్రారంభం..





**జహీరాబాద్ జూన్ 22(ప్రజాదర్బార్)** న్యాల్కల్ మండలం ఎంపీపీఎస్ చల్కి పాఠశాలలో నూతనంగా నిర్మించిన టాయిలెట్లు, వాష్‌రూమ్‌లు మరియు నీటి శుద్ధి వ్యవస్థను సినీ నటి, సామాజిక కార్యకర్త మంచు లక్ష్మి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలురకు 10 టాయిలెట్లు, బాలికలకు 10 వాష్‌రూమ్‌లు, స్మార్ట్ క్లాస్‌రూమ్ వంటి సదుపాయాలు ఏర్పాటవడం సంతోషకరమని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతకు ఇటువంటి మౌలిక సదుపాయాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. శుభ్రమైన తాగునీరు, మెరుగైన పారిశుధ్య సదుపాయాలు అందుబాటులో ఉండడం ద్వారా విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ఆమె అభిప్రాయపడ్డారు.ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. విద్యా రంగంలో మౌలిక వసతుల కల్పన ప్రభుత్వం మాత్రమే కాక ప్రతి పౌరుడి బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనార్దన్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# హాట్ కేకుల్లా అమ్ముడైన హౌసింగ్ బోర్డు ప్లాట్లు






**నల్లగొండ జిల్లా ప్రతినిధి జూన్ 22 (ప్రజాదర్బార్)**దేవరకొండ రోడ్డులోని హౌసింగ్ బోర్డు కాలనీలో వాణిజ్య అవసరాలకు నిర్దేశించిన ప్లాట్లు మంచి ధరతో హ్యాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి.ఈ కాలనీలోని 31 ప్లాట్లకు సోమవారం నాడు బహిరంగ వేలం నిర్వహించగా భారీ స్పందన వచ్చింది. 233 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్లాట్లకు చదరపు గజానికి రూ. 20,000 ( ఇరవై వేల రూపాయల) కనీస ధర నిర్ణయించగా, వేలం పాటలో గరిష్టంగా 75 వేల 500 రూపాయలకు కొనుగోలు చేశారు.ఈ భూముల వేలం ద్వారా సుమారు రూ. 44.15 కోట్ల ఆదాయం వచ్చిందని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ వి.పి.గౌతం తెలిపారు.నల్గొండ ఔటర్ రింగ్ రోడ్ కు సమీపంలోని ఈ భూములకు మంచి డిమాండ్ తో పాటు వేగంగా అభివృద్ధి చెందుతుండటం, ఎటువంటి వివాదాలు లేక పోవడంతో ప్లాట్ల బహిరంగ వేలంలో మంచి స్పందన వచ్చిందని అన్నారు.ఈ వేలం పాటలో భూములను కొనుగోలు చేయడానికి 201 బిడ్డర్లు పాల్గొన్నారని తెలిపారు. ఈ ప్లాట్ల విక్రయానికి సంబంధించి హౌసింగ్ బోర్డు గత నెలలో నోటిఫికేషన్ ఇచ్చింది. కొనుగోలు దారులు పోటీ పడి అన్ని ప్లాట్లను నిర్దేశించిన కనీస ధర కంటే దాదాపు 3 రెట్లు అధిక ధరకు కొనుగోలు చేయడం విశేషం. మొత్తం 31 ప్లాట్లలో చదరపు గజానికి కనీస ధర రూ.55,500 పలకగా, గరిష్ట ధర చదరపు గజానికి రూ. 75,500 పలలకడం విశేషం. మొత్తం మీద ఈ కాలనీలో విక్రయించిన ప్లాట్లకు చదరపు గజానికి ధర సుమారు 61 వేల రూపాయలు వచ్చిందని వైస్ ఛైర్మన్ తెలిపారు.

# విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన

### -మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పోలీసుల సూచన




**తుర్కపల్లి,ప్రజాదర్బార్ జూన్ 22:** యువత భవిష్యత్తును నాశనం చేసే డ్రగ్స్,గంజాయి వంటి మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని పోలీసు అధికారులు సూచించారు.మండల కేంద్రంలోని పడాల ముత్యాల మెమోరియల్ పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రదీప్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు ఆరోగ్యంతో పాటు భవిష్యత్తును కూడా దెబ్బతీస్తాయని తెలిపారు.విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి,పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పినపాక సర్పంచుల ఆవేదన పట్టించుకోండి సారు

### -ఎంపీడీవోపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సర్పంచులు
### -లేని తీర్మానాలకు బిల్లులు ఎలా చేయాలి..?
### -కలెక్టరే సమాధానం చెప్పాలని సర్పంచుల కన్నీటి ఆవేదన




**పినపాక, జూన్ 22, ప్రజాదర్బార్:** పినపాక మండలంలోని పలువురు గ్రామపంచాయతీ సర్పంచులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామసభలు, పంచాయతీ తీర్మానాలు లేకుండానే కొన్ని పనులకు బిల్లులు చేయాలని ఒత్తిడి తీసుకువస్తున్నారని ఆరోపిస్తూ ఎంపీడీవోకు,పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీలకు సంబంధించిన నిబంధనలు, చట్టాలను పాటిస్తూ పని చేస్తున్న తమపై అనవసర ఒత్తిళ్లు తీసుకురావడం సరికాదని సర్పంచులు పేర్కొన్నారు. గ్రామసభ ఆమోదం లేకుండా, పంచాయతీ తీర్మానం లేకుండా బిల్లులు ఎలా చేయగలమని ప్రశ్నించారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ప్రజాప్రతినిధులుగా తమ బాధ్యతలను నిర్వర్తించే క్రమంలో ఎదురవుతున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.తమ ఆవేదనను అధికారులు పట్టించుకోవడం లేదని, అందుకే పోలీసులను ఆశ్రయించాల్సి వచ్చిందని సర్పంచులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ అంశంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# గౌరవ వేతనాన్ని పాఠశాలకు విరాళంగా అందించిన సర్పంచ్

### -విద్యాభివృద్ధికి దీరావత్ వెంకటేష్ నాయక్ ముందడుగు



**భూదాన్ పోచంపల్లి,ప్రజాదర్బార్ జూన్ 22:**భూదాన్ పోచంపల్లి మండలం ఇంద్రియాల గ్రామ సర్పంచ్ దీరావత్ వెంకటేష్ నాయక్ తనకు అందిన గౌరవ వేతనం రూ.32,500ను గ్రామ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పిల్లలే దేశ భవిష్యత్తని, వారికి మెరుగైన విద్యా వసతులు కల్పించడం అందరి బాధ్యత అని అన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు తన వంతు సహకారంగా ఈ విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు.సర్పంచ్ నిర్ణయాన్ని పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్థులు అభినందించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ రెవెల్లి అశోక్,మాజీ సర్పంచ్ బండి కృష్ణగౌడ్,ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశాలు

**చేవెళ్ల, జూన్ 22(ప్రజాదర్బార్ ):** డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిగ్రీ కోర్సుల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు కొనసాగుతున్నాయని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, చేవెళ్ల కో-ఆర్డినేటర్ కె. సూర్యనారాయణ తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ మొదటి సంవత్సరం కోర్సుల్లో చేరేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు.

ఇంటర్మీడియట్ లేదా దానికి సమాన అర్హత కలిగిన విద్యార్థులు ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం డిగ్రీ రెండో, మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ ట్యూషన్ ఫీజులు చెల్లించుకోవాలని సూచించారు. చేవెళ్లతో పాటు పరిసర ప్రాంతాల విద్యార్థులు ఓపెన్ యూనివర్సిటీ అందిస్తున్న అవకాశాలను వినియోగించుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని సూర్యనారాయణ కోరారు. ప్రవేశాలు, ఫీజులు తదితర వివరాల కోసం 9908640914 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### -కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్ రవికుమార్



**తుర్కపల్లి,ప్రజాదర్బార్ జూన్ 22:**ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తహసీల్దార్ రవికుమార్ సూచించారు.సోమవారం గంధమల్ల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా గోదాములకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోలు,నిల్వ,రవాణా ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు.కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

# అర్హుల పేర్లు పోకుండా జాగ్రత్త పడాలి
# ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి...





**జహీరాబాద్ జూన్ 22 (ప్రజాదర్బార్)** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026 ప్రక్రియలో అర్హులైన ఏ ఒక్కరి పేరు గల్లంతు కాకుండా జాగ్రత్త పడాలని, ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరగాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఏజెంట్లకు ఈ ప్రక్రియపై ప్రత్యేక అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ ఇన్‌ఛార్జ్ శ్రీ సచిన్ సావంత్, పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ శేట్కార్, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు మూలస్తంభమని, ప్రతి ఓటరు తమ ఓటు హక్కుపై అవగాహన పెంపొందించే దిశగా బూత్ లెవెల్ ఏజెంట్లు విశేషంగా కృషి చేయాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఉద్దేశాన్ని, ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి, ఈ విధానాలపై ఉన్న అపోహలను పూర్తిగా తొలగించాలన్నారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదయ్యేలా ఏజెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను గుర్తించి సవరణలు చేపట్టడంతో పాటు, అర్హుల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగింపునకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేందుకు ఎన్నికల సంఘం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర ఎంతో కీలకమని వారు స్పష్టం చేశారు. ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ చంద్రశేఖర్, రాష్ట్ర సీనియర్ నాయకులు డా. సిద్దం ఉజ్వల్ రెడ్డి, మాజీ టీజీఐడీసీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, ఎస్ఐఆర్ కో ఆర్డినేటర్ మహ్మద్ గౌస్, ఆత్మ కమిటీ చైర్మన్ రాంలింగారెడ్డి, సీడీసీ చైర్మన్ ముబీన్, జహీరాబాద్ కోహీర్ మున్సిపల్ చైర్మన్లు యూనూస్, అశోక్ పాల్గొన్నారు. వీరితో పాటు జహీరాబాద్ నియోజకవర్గ మండల కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు పి. నర్సింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నరేష్ గౌడ్, మల్లన్న పాటిల్, ఉదయ్ శంకర్ పాటిల్, ముజఫర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హన్మంతరావు పాటిల్, కండెం నర్సింహులు, శ్రీకాంత్ రెడ్డి, ఖాజామియా, కుతుబోద్దిన్, మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, జాఫర్, అరుణ్ కుమార్, జమిలాలోద్దిన్, జహీంగిర్, అక్రం, నిజాం, జావిద్, అతిక్, మహేష్, సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవ తరగతిలో లో ఉత్తమ ప్రతిభ
# కనబరిచిన వారికి ప్రతిభ పురస్కారాలు





**మేళ్లచెరువు: జూన్ 22 (ప్రజా దర్బార్)**మేళ్లచెరువు మండల కేంద్రంలో భద్రావతి భావన ఋషి సహిత, మార్కండేయ స్వామి దేవాలయము నందు 2026వ సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 500 పైగా మార్కులు సాధించిన పద్మశాలి విద్యార్థిని విద్యార్థులకుజిల్లా అధ్యక్షులు అప్పం శ్రీనివాస్ చేతులమీదుగా నగదు ప్రోత్సాహ కాలను, ప్రతిభా పురస్కారాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అప్పం శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజానికి గుడి– బడి రెండు అవసరమే అన్నారు. గుడి మానవ జీవితం ధర్మ మార్గంలో ఎలా నడవాలో నేర్పుతుందన్నారు. బడి సమాజంలో ఎలా బ్రతకాలో, కష్టసుఖాలను ఎలా ఎదుర్కోవాలో నేర్పిస్తుంది అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు వెయ్యి రూపాయలు నగదు బహుమతిని అందించారు. ప్రతి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులను ఇలాగే అభినందించాలని కోరారు. ఇట్టి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి అన్నదాన సత్రం అధ్యక్షులు చిన్నం.వీరమల్లు, గోన.చినంకయ్య, మార్కండేయ దేవాలయ కమిటీ చైర్మన్ సామిలేటి. రంగారావు, మేళ్లచెరువు మండల పద్మశాలి అధ్యక్షులు మిట్ట కోలు సాయికుమార్, గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు అవ్వరు.రాజు, దామర్ల అంజి. మధు. తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మీడియా విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గా రవీందర్ నాయక్‌తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మీడియా విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గా ధరావత్ రవీందర్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరంరాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలిపారు. రవీందర్ నాయక్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ కారుల ఆత్మ గౌరవం కోసం పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. స్వ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమకారులు చేసిన కృషిని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రవీందర్ నాయక్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి, మీడియా విభాగం నాయకత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# యువత మాదకద్రవ్యాల దుష్ప్రభావం పడకుండా జాగ్రత్తగా ఉండాలి...

**-ఎస్సై హనుమాన్ నాయక్..**




**జూన్ 22:(ప్రజా దర్బార్)**యువత మాదకద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని చిలుకూరు ఎస్సై హనుమాన్ నాయక్ అన్నారు. మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా ఎస్సైమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని, యువతపై మాదక ద్రవ్యాల దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడడం మన అందరి బాధ్యత అని అన్నారు.చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక రుగ్మతల భారిన పడతారన్నారు. మాదకద్రవ్యాలు సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయవిక్రయాలు అన్నీ క్రిమినల్ నేరాలని.. కఠినశిక్షలు వుంటాయని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వాళ్ళు వాటి నుంచి విముక్తి కోసం స్వయంగా ముందుకు వస్తే వారిపై ఎలాంటి నేర విచారణా ఉండదన్నారు. ఉచితంగా వైద్య సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీసు సిబ్బంది ఏఎస్ఐ వెంకటేశ్వరరావు హెడ్ కానిస్టేబుల్ నాగరాజు కానిస్టేబుల్ సలీం మరియు తిరుపతి పాల్గొన్నారు.

# మనస్థాపానికి గురై ఒక వ్యక్తి ఆత్మహత్య



**మునగాల, జూన్ 22(ప్రజా దర్బార్)**గత ఐదు నెలలుగా ప్రేమించుకుంటున్న యువతీ యువకుల మధ్య కులం అడ్డుగా నిలవడంతో మనస్థాపానికి గురై సోమవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన వెలుగులోకి వచ్చింది వివరాలకు వెళ్తే, మండల పరిధిలోని ఆకుపాముల గ్రామానికి చెందిన చట్టు కోటేశ్వరరావు (27)అదే గ్రామానికి చెందిన షేక్ షమా లు ఇద్దరు గత ఐదు నెలలుగా ప్రేమించుకుంటన్నారు. ఈ ప్రేమ వివాహం ఇద్దరి తల్లిదండ్రులకు ఇష్టం లేక వారిద్దరూ కోదాడ నియోజకవర్గంలో ఉన్న నల్లబండగూడెం సమీపంలో శివుని గుడిలో వివాహం చేసుకున్నారు. అప్పటినుండి వారు ఇరువురి తల్లిదండ్రులకు తెలియకుండా విజయవాడలో కాపురం పెట్టారు. కోటేశ్వరరావు షమా ఇరువురు కలిసి 21వ తారీకున జగ్గయ్యపేటలోని ఒక షాపులో షాపింగ్ చేస్తుండగా ఆకుపావుల గ్రామానికి చెందిన ఓ యువతీ చూసి వారి తల్లిదండ్రులకు సమాచారం అందించింది. ఆకుపాముల గ్రామానికి చెందిన షేక్ జానిమియా, కెశగాని ఆంజనేయులు, షేక్ రషీద్, షేక్ ఇస్మాయిల్ కలిసి ఆటో వేసుకొని జగ్గయ్యపేట వెళ్లారు. షాప్ లో షాపులు చేస్తున్న ఇరువురిని పట్టుకొని మృతుడు కోటేశ్వరావు ని బూతులు తిడుతూ, కొట్టి షమా ను తీసుకొని ఆటోలో వెళ్లారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న షమా ను తీసుకు వెళ్లడంతో మృతుడు కోటేశ్వరరావు మనస్థాపం చెంది ఇంటికి తిరిగి వచ్చాడు. తన భార్యను తీసుకొని వెళ్ళటంతో కోటేశ్వరరావు మనస్థాపానికి గురై మొబైల్ ఫోన్లో తను మరణానికి కారణమైన వారి పేరుతో రికార్డు చేసి తన ఇంటిలోని వరండాలో సోమవారం ఉదయం ఉరి వేసుకొని చనిపోయాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు స్టేషన్ ఇన్చార్జి ఏఎస్ఐ వెంకటరత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ రామకృష్ణారెడ్డి సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఎస్సైలు పోలీస్ సిబ్బంది గ్రామంలో బందోబస్తు నిర్వహించి మృతుడు కోటేశ్వరరావు అంత్యక్రియలు నిర్వహించారు.

# ఏఎస్ఐల నుంచి ఎస్ఐలుగా
# పదోన్నతి పొందిన ఇద్దరు అధికారులు..

**- పదోన్నతి చిహ్నాలు అలంకరించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,.**





**మెదక్ జిల్లా ప్రతినిధి,జూన్ 22:( ప్రజా దర్బార్ )**జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మాణిక్ ప్రభు, వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సదత్ హుసైన్ ఏఎస్ఐల నుంచి ఎస్ఐలుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ వారి భుజాలపై పదోన్నతి చిహ్నాలను అలంకరించి అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడు తూ, పదోన్నతి అనేది కేవలం హోదా పెరుగుదల మాత్రమే కాదని, ప్రజలకు మరింత బాధ్యతాయుతంగా సేవలందించే అవకాశమని అన్నారు. చట్ట పరిరక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల సమస్యల పరిష్కారంలో నిబద్ధతతో పనిచేస్తూ జిల్లా పోలీసు శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు.పదోన్నతి పొందిన అధికారులు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తామని తెలిపారు.

# గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన




**సూర్యాపేట, ప్రజాదర్బార్ ప్రతినిధి :** అంతర్జాతీయ మత్తుపదార్థాల వ్యతిరేక దినోత్సవం (జూన్ 26) సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో జయ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ సీఐ వెంకటయ్య మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మత్తుపదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలను వివరిస్తూ.. వీటిని వాడినా, విక్రయించినా, రవాణా చేసినా చట్టపరంగా కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. మండల పరిధిలో వారం రోజుల పాటు ఈ అవగాహన కార్యక్రమాలు సాగుతాయని సీఐ తెలిపారు. ఎవరైనా మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే డయల్ 100, 112 లేదా తెలంగాణ రాష్ట్ర ఈగల్ పోలీస్ టోల్ ఫ్రీ నంబర్ 1908 కి సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు 'మత్తుపదార్థాల రహిత సమాజ స్థాపన'కై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక 'యాంటీ డ్రగ్స్ సోల్జర్' సెల్ఫీ పాయింట్ వద్ద విద్యార్థులు ఉత్సాహంగా ఫోటోలు దిగారు. ఈ సదస్సులో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల మూడో మహాసభ సమావేశం



**మేళ్లచెరువు: జూన్ 22 (ప్రజా దర్బార్)**మేళ్లచెరువు మండల కేంద్రంలో డివైఎఫ్ఐ మండల మూడో మహాసభ కె. నరసింహారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు వట్టేపు సైదులు ముఖ్యఅతిథిగా హాజరై యువత ఎదుర్కొంటున్న సమస్యలు, ఉద్యమాల అవసరంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మండల కార్యదర్శి భావన ఆదినారాయణ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎన్. నరసింహారావు, ప్రధాన కార్యదర్శిగా మేడిపల్లి అశోక్‌తో పాటు మరో తొమ్మిది మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ మహాసభలో ప్రజాసంఘాల మండల నాయకులు బత్తుల సైదులు, గుండు సైదులు, టి. స్వామి, జి. అచ్యుతరావు, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటానికి విజయ ఫలితంలి

**-ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటానికి పాలాభిషేకం**



**రామన్నపేట,ప్రజాదర్బార్ జూన్ 22:** ఆదాని అంబుజా సిమెంట్ కంపెనీ ఏర్పాటు నిలిపివేయడంలో కృషి చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ వేముల వీరేశం చిత్రపటానికి రామన్నపేటలో సోమవారం పాలాభిషేకం నిర్వహించారు.సుభాష్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కాలుష్య కారక పరిశ్రమ ఏర్పాటును అడ్డుకోవడంలో ఎమ్మెల్యేతో పాటు స్థానిక ప్రజలు,అఖిల పక్షాలు కలిసి కృషి చేశాయని నాయకులు పేర్కొన్నారు.ఫ్యాక్టరీ నిలిపివేతతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారని తెలిపారు.స్థానిక సర్పంచ్ గరిక సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జిలకల ప్రభాకర్,గోదాసు పృథ్వీరాజ్,పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్,జెల్ల వెంకటేశం,ఎండి రెహాన్,సాల్వేరు అశోక్,వనం చంద్రశేఖర్ రామన్నపేట ఉప సర్పంచ్ మోటె రమేష్, వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# దాతృత్వం చాటుకున్న దంపతులు విద్యార్థులకు స్కూల్ బ్యాగులు విద్య సామాగ్రి పంపిణీ

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జూన్ 22 (ప్రజా దర్బార్)నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెర గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో గద్వాల జిల్లాకు చెందిన వాత్సవులు రమేష్--అనురాధ దంపతులు విద్యార్థుల కోసం స్కూల్ బ్యాగులు, పలకలు, నోట్‌బుక్స్, షూస్ తదితర 50 వేలు విలువచేసే విద్యా సామగ్రిని అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగర్‌కర్నూల్ ఎంఈఓ కురుమయ్య వారి చేతుల మీదుగా పాఠశాలలో చదువుతున్న 80 మంది పేద విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ కురుమయ్య మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం దాతలు ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడంతో పాటు సమాజానికి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటస్వామి ఉపాధ్యాయులు శివ ప్రసాద్, అమరేందర్ రెడ్డి, ఎండి లతీఫ్, సత్యనారాయణ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**– బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజిత్ రావు.**

దండేపల్లి, జూన్ 22 (ప్రజా దర్బార్) : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా దగా చేస్తోందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దండేపల్లి మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ప్రస్తుత ప్రభుత్వం నిలబెట్టుకోలేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో రైతులకు అండగా నిలిచిన పెట్టుబడి సాయాన్ని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని నమ్మబలికి, అధికారంలోకి వచ్చాక రకరకాల ఆంక్షలతో రైతులను మోసం చేశారని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరైన వసతులు కల్పించడంలో విఫలమైందని,తరగు పేరుతో 5 కీలోలు,హామాలి,లోడింగ్ చార్జీల పేరుతో రైతులను దోచుకున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు స్వర్గం చూపిస్తామన్నారు, కానీ నేడు క్షేత్రస్థాయిలో రైతులు తమ హక్కుల కోసం రోడ్లపైకి వచ్చి పోరాడాల్సిన పరిస్థితి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమాన్ని విస్మరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డట్టేనని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన మొండివైఖరిని వీడి, రైతులకురావాల్సిన అన్ని రకాల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.నకిలి ట్రక్ షీట్లతో లక్షలాది రూపాయలు దోచుకున్నారని,ఇవి ఎవరి జెబులోకి వెళ్ళాయని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ పసర్తి అనిల్, నాయకులు గోట్ల భూమన్న యాదవ్,అఖీల్, అల్లంల సంతోష్ యాదవ్,నక్క తిరుపతి,అజయ్ గౌడ్,సుధాకర్,పత్తిపాక శ్రీనివాస్, వెంకటరమణ, రాయమల్లు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పీఆర్టీయూఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం




పెంచికల్‌పేట్, జూన్ 22,ప్రజాదర్బార్ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పీఆర్టీయూఎస్ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని మండల అధ్యక్షుడు జి. యాదగిరి అన్నారు. మండలంలోని జెడ్పీఎస్ఎస్ పెంచికల్‌పేట్ పాఠశాలలో పీఆర్టీయూఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ కరువు భత్యం బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 317 జీవోను సవరించి ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు. కేజీబీవీ ఉపాధ్యాయినులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మినిమమ్ టైమ్ స్కేల్ అమలు చేయాలని, బదిలీలు, పదోన్నతులు తక్షణమే చేపట్టాలని అన్నారు.అదేవిధంగా సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, ఉపాధ్యాయులకు సంబంధించిన అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు గంగాభవాని, జిల్లా మహిళా కార్యదర్శి డి. సుజాత, మండల మహిళా కార్యదర్శి ప్రియాంక, ప్రధానోపాధ్యాయులు విజయనిర్మల, లక్ష్మీ, భారతి, భాగ్యశ్రీ, ఈశ్వరరావు, సంతోష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం కృషి

**మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**

లక్సెట్టిపేట జూన్ 22( ప్రజా దర్బార్): ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు.
సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలపై వైద్యులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సేవలు అందించే విషయంలో వైద్యులు నిర్లక్ష్యం వహించకూడదని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలతో పాటు మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి ని దృష్టి లో పెట్టుకుని రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని తెలిపారు. అభివృద్ధి విషయంలో కాంప్రమైజ్ అయ్యేది లేదని పేర్కొన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చిన అభివృద్ధి కార్యక్రమాలు



నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దిలీప్ కుమార్ ,మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, చైర్మన్ దొంత అంజలి నరసయ్య ,వైస్ చైర్మన్ మోత్కూరి రాజేశ్వరి వెంకటస్వామి గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్ చంద్ , వైస్ చైర్మన్ ఆరిఫ్, నాయకులు సయ్యద్ షాహిద్ అలీ ,గడ్డం త్రిమూర్తి ,చల్ల నాగభూషణం, పూర్ణచందర్రావు ,తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో రాయితీ

**– ప్రైవేటు విద్యాసంస్థల యజమాన్యం కు డీఈఓ ఆదేశం**

**– టి యు డబ్ల్యూ జే( ఐ జే యు) జిల్లా అధ్యక్షులు మాధవరావు**

వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 22 (ప్రజా దర్బార్ ) వనపర్తి జిల్లా పరిధిలో అన్ని మండలాలలో గత పదేళ్లుగా జర్నలిస్టుల పిల్లలకు విద్యాభారం తగ్గించేందుకు యూనియన్ కృషి చేస్తోందనీ టీయూడబ్ల్యూజే (ఐజేయు) వనపర్తి జిల్లా అధ్యక్షులు మాధవరావు స్పష్టం చేశారు. జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీలు కల్పిస్తూ సోమవారం విద్యాశాఖ ప్రొసీడింగ్స్ జారీ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా విద్యాశాఖ ఏవో చేతుల మీదుగా ఉచిత విద్య ప్రొసీడింగ్స్ ప్రతులను టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ జిల్లా అధ్యక్షులు డి. మాధవరావు కు అందజేశారు. 2026-28 విద్యా సంవత్సరానికి గాను జిల్లా కలెక్టర్ జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డులు కలిగిన జర్నలిస్టుల పిల్లలకు ఒకరికి పూర్తిగా ఉచిత విద్య, రెండో బిడ్డకు 50 శాతం ఫీజు రాయితీతో విద్య అందించాలని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు సూచించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు మాధవరావు మాట్లాడుతూ, గత పదేళ్లుగా జర్నలిస్టుల పిల్లలకు విద్యాభారం తగ్గించేందుకు యూనియన్ కృషి చేస్తోందన్నారు. వారి ప్రతిపాదన మేరకు ప్రతి ఏడాది విద్యాశాఖ



అధికారులు ఒక విద్యార్థికి పూర్తి ఫీజు మినహాయింపు, మరో విద్యార్థికి 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా సర్క్యులర్ జారీ చేస్తున్నట్లు తెలిపారు. సమాజానికి సమాచారాన్ని అందించడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి కుటుంబాలు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ రాయితీలను అమలు చేసి జర్నలిస్టుల కుటుంబాలకు సహకరించాలని కోరారు. ఈ నిర్ణయం జర్నలిస్టుల పిల్లల విద్యాభారాన్ని తగ్గించడంలో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ నితిక పంత్

ఆసిఫాబాద్ (ప్రజాదర్బార్): జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నితిక పంత్ ఫిర్యాదు దారుల సమస్యలను స్వయంగా విని, చట్టప్రకారం త్వరితగతిన పరిష్కరిం చాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రజలనుండి మొత్తం 15 ఫిర్యాదులను స్వీకరించారు.సమస్యలపరిష్కారానికి సంబంధిత పోలీస్ అధికా రు లతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు. ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా నిర్భయంగాపోలీస్ సేవలను వినియో గించు కోవాలని, ప్రతి సోమవారంనిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్విని యోగంచేసుకోవాలని ఎస్పీ సూచించారు.



జిల్లా పోలీస్‌శాఖ ప్రజలకు చేరువ గాఉండిశాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

జన్నారం, జూన్ 22 (ప్రజాదర్బార్): ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని మరోసారి నిరూపిస్తూ, మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం అందజేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సూచనల మేరకు జన్నారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వైద్య చికిత్సలు మరియు ఇతర అత్యవసర అవసరాల కోసం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఊరటనిస్తోందన్నారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .కార్యక్రమంలో జన్నారం సర్పంచ్ అజ్మీరా కళావతి-నందునాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అజ్మీరా నందునాయక్, ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ,



పట్టణ అధ్యక్షుడు మంద రాజేష్, మాజీ ఎంపీటీసీ రియాజొద్దీన్, నాయకులు కట్టెకొల మహేశ్, ఆజర్, జహీర్, జీలకర గంగన్న, రసమల్లా పాపాగౌడ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయంగా చేతిలో ప్రత్యక్షమైన బి- ఫాతిమామ్మ...

ప్రజా దర్బార్ రెబ్బెన (జూన్ 22):కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం రాజారం గ్రామపంచాయతీలో కొలువై ఉన్న పీరీలు ఎంతో మహిమగలవి. ఆదివారం రోజు అనగా మొహర్రం ఐదవ రోజు సాక్షాత్తుగా చేతిలో బి- ఫాతిమా అమ్మ దర్శనమిచ్చింది. వివరాల్లోకి వెళితే బాల్దారాపు. రాజేందర్ ం/శీ బానయ్య అనే వ్యక్తికి నాలుగు సంవత్సరాలుగా బి ఫాతిమా అమ్మ ఒంటిపైకి వచ్చేది. వచ్చిన మొదటి సంవత్సరంలోనే బి ఫాతిమా అమ్మ సవారి వచ్చిన రాజేందర్ పూనకం వచ్చి మన పీరీల కొట్టం నుండి రెండు కిలోమీటర్ల దూరంలో పోచమ్మ చెరువు ఉంది. ఆ చెరువులో బి ఫాతిమా సవారి ఉంది. సగం దూరం వస్తే నేను వస్తాను అని ఒంటిపైకి వచ్చిన బి ఫాతిమామ్మ సవారి వచ్చిన రాజేందర్ తెలియజేశారు. కానీ ముస్లిం పెద్దలు, జనాలు ఎవరు నమ్మలేదు. ఇలా మూడు సంవత్సరాలు గడిచాయి. ఈ సంవత్సరం మొహర్రం 5వ రోజు మళ్లీ రాజేందర్ కి బి ఫాతిమా సవారి వచ్చి నేను నీ చేతిలో స్వయంగా వచ్చి ప్రత్యక్షమవుతాను అని సవారి వచ్చిన రాజేందర్ చెప్పాడు. అయితే ప్రతి సంవత్సరం ఈ విధంగానే చెప్తున్నాడు ఒకసారి ఇతని మాటలు నమ్మి చూద్దామని ముస్లిం పెద్దలు, గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామస్తులు అందరూ కలిసి పీర్ల కొట్టం నుండి డప్పులు, భాజలతో కిలోమీటర్ దూరం వరకు ముస్లిం పెద్దలు ప్రజలు తండోపతండాలుగా బయలుదేరారు. ఊహించుకొని విధంగా మార్గమధ్యలో సవారి వచ్చిన రాజేందర్ ఆగి తన చేతిలో స్వయంగా బి ఫాతిమా సవారి ప్రత్యక్షమైంది. ఇది చూసిన జనాలు ఆశ్చర్యానికి గురయ్యారు. ముస్లిం పెద్దలు జనాలు చేతిలో నుండి తీయడం



ఇంతవరకు చూడలేదని ఈ అదృశ్య భాగ్యాన్ని మాకు కలగజేసినందుకు బి ఫాతిమా అమ్మకి చేతులెత్తి మొక్కారు. సాక్షాత్తుగా దేవుడు ఉన్నాడు అనడానికి నిలువెత్తు నిదర్శనం బి ఫాతిమా అమ్మ దర్శన భాగ్యమని జనాలు కొనియాడారు. మా రాజారం గ్రామపంచాయతీ ప్రజలు ఎంతో అదృష్టవంతులని అన్నారు.

# పదేండ్ల పాలనలో అద్భుతాలు సృష్టించాం




**కాంగ్రెస్ పాలనలో పాత జ్ఞాపకాలు చూస్తున్నాం**

**జిల్లా అధికార పార్టీ ప్రతినిధి వాకిటి శ్రీధర్**

ఖిల్లా ఘణపురం జూన్ 22 (ప్రజా దర్బార్ )వనపర్తి జిల్లా ఘణపురం మండలం లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నష్టపరిచే విధంగా చేసిన అంశాలపై బిఆర్ఎస్ నాయకుల మీడియా సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా బారసా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన పనులలో కాంగ్రెస్ ప్రభుత్వం సగం చేస్తే శభాష్ పావు సగం చేస్తే చప్పట్లు అని తీరులో అనంతపడుతున్నారనీ ఎద్దేవ చేశారు. దేశానికి గత 10 సంవత్సరాల లో వ్యవసాయ రంగంలో వెన్నెముకగా తెలంగాణ రాష్ట్రం నిలిపిన గణిత కేసిఆర్ కు దక్కుతుందని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వ్యవసాయాన్ని బలోపేతం చేస్తేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని భావించి ఎన్నో నూతన కార్యక్రమాలను చేపట్టి రైతులకు దగ్గరయ్యారు. ప్రమాణస్వీకారం చేసిన తర్వాత మొట్టమొదటిసారిగా రైతు పెట్టుబడిగా రైతుబంధు పథకం అమలు చేశారు. 11 సార్లు రైతుబంధు 72,000 కోట్లు రైతులు ఖాతాలో జమ చేశారాని దానితోపాటు రైతు బీమా ప్రీమియం తదితర అంశాలపై మొత్తంగా కలిపి వ్యవసాయం చేసే రైతులకు లక్ష కోట్లు ఇచ్చిన ఘనత కేసిఆర్ ది అని పేర్కొన్నారు.
మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ
వ్యవసాయ రంగాన్ని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఎంతో అభివృద్ధిలోకి తెచ్చారు. ఇప్పుడొచ్చిన ముఖ్యమంత్రి ఆ వడ్లు వేయవద్దు ఈ వడ్లు వేయవద్దు అని రైతులకు ఆంక్షలు పెట్టడం ఎంతవరకు కరెక్ట్ అని ఇదే ముఖ్యమంత్రి గతంలో ఏం మాట్లాడరో గుర్తుంచుకోవాలని తీవ్రంగా విమర్శించారు. రెండున్నర ఏళ్లలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా కేసీఆర్ ను నిరంజన్ రెడ్డి ని తిట్టడం తప్ప ఏమి చేయలేదని గుర్తు చేశారు. మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్ మాట్లాడుతూఎర్రటి ఎండల్లో ఘనప సముద్రాన్ని అలుగు పారించిన ఘనత మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ది. ఆరోజు దాదాపు మండలంలో 25 వేల ఎకరాలకు సాగునీరు అందించారు.
ఘణపసముద్రంతో పాటు మండలంలో మిగిలిపోయినటువంటి గిరిజన తండాలు మరికొన్ని గ్రామాలకు 5,000 ఎకరాలకు సాగు నీరు అందించాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాట్లాడి కర్నేతాండా లిఫ్ట్ ద్వారా నీళ్లు పారించడానికి కృషి చేశారు.
ఘనపసముద్రంకు నీళ్లు వచ్చిన తర్వాత ముంపుకు గురైనటువంటి 600 ఎకరాల భూములకు సంబంధించిన రైతులు మా ప్రాంతానికి మేలు జరిగింది కానీ మునిగిపోయిన రైతులం నష్టపోతున్నామని పల్లె నిద్రకు వచ్చిన నిరంజన్ రెడ్డితో మొరపెట్టుకున్నారు.
ఘణప సముద్రాన్ని రిజర్వాయర్ చేస్తే తప్ప పరిహారానికి పూర్తి న్యాయం జరగదని రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మంజూరు చేయించి రైతులకు నష్టపరిహారం వచ్చే విధంగా కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించేలా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

**ప్రతిరోజూ వ్యాయామం చేస్తే శారీరక, మానసిక దృఢత్వం సాధ్యం అదనపు ఎస్పీ రాజేష్ మీనా**

వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 22 (ప్రజా దర్బార్ )ఒలింపిక్ డే రన్ అనేది కేవలం పరుగు కార్యక్రమం కాదు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి, యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడానికి, ఐక్యతా భావాన్ని బలోపేతం చేయడానికి ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే మహత్తర ఉద్యమం ప్రతి ఒక్కరూ క్రీడలను జీవితంలో భాగంగా మార్చుకుని ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణ కలిగిన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా జిల్లెల చిన్నారెడ్డి,వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా పిలుపునిచ్చారు. అనంతరం వారు క్రీడాజ్యోతిని వెలిగించి ఒలంపిక్ డే రన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ చౌక్ మీదుగా రాజీవ్ చౌరస్తా నుండి బస్ డిపో నుండి పాలిటెక్నిక్ కళాశాల వరకు ఉత్సాహంగా సాగింది ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యతగా గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి గ్రామంలో, ప్రతి పాఠశాలలో క్రీడా సంస్కృతి పెంపొందితేనే భవిష్యత్ ఒలింపియన్లు తయారవుతారని అన్నారు. యువత శారీరకంగా దృఢంగా, మానసికంగా స్థిరంగా, సామాజికంగా బాధ్యతాయుతంగా ఎదగాలంటే క్రీడలే ఉత్తమ మార్గమని పేర్కొన్నారు. ఒలింపిక్ డే రన్ ద్వారా ప్రజలందరిలో ఆరోగ్యంపై అవగాహన పెరిగి, ఫిట్ ఇండియా -- హెల్తీ ఇండియా లక్ష్యాల సాధనకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం



చేశారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, ఆరోగ్యకరమైన జీవన విధానానికి, క్రమశిక్షణకు మరియు దేశభక్తి భావన పెంపొందించడానికి అత్యంత ప్రభావవంతమైన సాధనమన్నారు. యువత తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రీడలను జీవితంలో భాగంగా మార్చుకోవాలని సూచించారు.
యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సమయపాలన మరియు జట్టు భావనను పెంపొందిస్తాయని తెలిపారు. నేటి యువత మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలపై ఎక్కువ సమయం గడపకుండా క్రీడల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. క్రీడలు యువతను మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలు మరియు నేరప్రవృత్తులకు దూరంగా ఉంచి సత్ప్రవర్తన కలిగిన పౌరులుగా తీర్చిదిద్దుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్, ఎస్.ఎల్.ఎన్. మాధవి రమేష్, ఒలింపిక్ డే కన్వీనర్లు, జిల్లెల సురేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి , బొలమోని కుమార్, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మాచారి, జిల్లా యువజన క్రీడల అధికారి, సుధీర్ కుమార్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివాజీ, పీడీలు మన్యం యాదవ్, శ్రీనివాసులు, నిరంజన్ గౌడ్, మధు, శ్రీదేవి, ఈశ్వరమ్మ, వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువత శారీరక దృఢత్వానికి వ్యాయామం ఎంతో అవసరం

**– మంత్రి వివేక్ వెంకటస్వామి**



రామకృష్ణాపూర్, జూన్ 22 (ప్రజాదర్బార్): నేటి యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంలో వ్యాయామం కీలక పాత్ర పోషిస్తుందని కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్కేపీ ఎక్స్ రోడ్ (9వ వార్డు) వద్ద సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన 'శ్రీ మారుతి పవర్ జిమ్'ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ?ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని, ఉల్లాసాన్ని పెంపొందించుకోవడానికి జిమ్ములు ఎంతగానో దోహదపడతాయన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రీడలు, వ్యాయామంపై ఆసక్తి పెంచుకోవాలని, తద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం జిమ్‌లో ఏర్పాటు చేసిన ఆధునిక వ్యాయామ పరికరాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి, జిమ్ నిర్వాహకుడు సత్యను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్నాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు పల్లె రాజు, వార్డు కౌన్సిలర్లు కూతురు ప్రభాకర్, బీమా మల్లేష్‌లతో పాటు పలువురు పార్టీ నాయకులు, స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ జిల్లాలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**– తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలదేవి**



జూన్ 22, 2026: (ప్రజాదర్బార్) ఆసిఫాబాద్ :జిల్లాలో క్రీడల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలదేవి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. హరిత, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, జిల్లా అటవీ అధికారి బాలమణి లతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో క్రీడారంగం తో పాటు మైదానాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని జనకాపూర్ క్రీడా మైదానం కొరకు కేటాయించిన స్థలాన్ని మైదానం అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పన, కౌటాల మండల కేంద్రంలో గల మినీ స్టేడియం అభివృద్ధికి ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా చేపట్టిన కార్యక్రమాలపై వివరించారు. అనంతరం క్రీడా శాఖ అధికారులతో కలిసి జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల క్రీడా మైదానం, ఆదర్శ క్రీడా పాఠశాల మైదానాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టరేట్ కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలదేవి కు జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా యువజన సేవల శాఖ అధికారి అశ్వక్ అహ్మద్, క్రీడ శాఖ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు మండలాల రైతుల హక్కుల కోసం ఎమ్మెల్యే కోవ లక్ష్మి చొరవ


**–అటవీ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి రైతుల సమస్యలు**




జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, జూన్ 22: ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని జైనూర్, కెరమెరి, సర్పూర్ (యు), లింగాపూర్ మండలాల్లో గత 50 ఏళ్లుగా సాగు చేస్తున్న ఎస్సి,బిసి,మైనార్టీ, గిరిజనేతర రైతులు అటవీ శాఖ అధికారుల వల్ల ఎదుర్కొంటున్న సమస్యలను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి సోమవారం హైదరాబాద్లోని అరణ్య భవన్‌లో తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారి డా.సి.సువర్ణ, (ఐఎఫ్ఎస్) దృష్టికి తీసుకెళ్లారు.రైతుల జీవనాధారమైన భూములకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా సంబంధిత అధికారులకు తగిన సూచనలు జారీ చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే కోరారు. దీనిపై స్పందించిన డా.సి.సువర్ణ సమస్యను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో జైనూర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంతియాజ్ లాల, వివిధ మండలాల నాయకులు, రైతులు, తదితరులున్నారు.

# హనుమాన్ షెడ్డు నిర్మాణానికి సహకరించాలి

**–మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు వినతిపత్రం అందజేసిన పవర్ గూడ గ్రామస్తులు**



జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్ జూన్ 22: మండలంలోని పవర్ గూడ గ్రామపంచాయతి పరిధిలోని పవర్ గూడ బి ప్రాంతంలో ఉన్న హనుమాన్ దేవాలయం వద్ద భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు హనుమాన్ షెడ్డు నిర్మాణాన్ని మంజూరు చేయాలని కోరుతూ ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుకి సోమవారం గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో హనుమాన్ దేవాలయం ఆధ్యాత్మిక కేంద్రంగా కొనసాగుతుండగా, పండుగలు,ప్రత్యేక పూజల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. అయితే భక్తులు ఎండ, వర్షాల సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో దేవాలయం సమీపంలో షెడ్డు నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు ఆత్రం సక్కు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆత్రం సక్కు గ్రామస్తుల విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. హనుమాన్ షెడ్డు నిర్మాణం జరిగితే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పవర్ గూడ సర్పంచ్ తొడసం రాజేందర్ పటేల్ బాలేరావు,గిర్చావ్, కోవ ప్రకాష్,మడవి కృష్ణ, గ్రామ పెద్దలు,యువకులు, భక్తులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం చేసిన కార్యదర్శి



**నిలదీసిన వార్డ్ మెంబర్లు దాటేస్తున్న కార్యదర్శి**

నడికూడ ప్రజాదర్బార్ జూన్ 22 మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ చెందిన వార్డ్ మెంబర్లు గోనెల రమేష్, పసుల ఎలీషా ఆనంద్ పత్రిక సమావేశం నిర్వహించి మాట్లాడుతూ కాలనీలోని సైడ్ కాలువలు అస్తవ్యస్తంగా ఉన్నాయని శుభ్రం చేయడం లేదని ఆరోపించారు. నడికూడ గ్రామ కార్యదర్శిగా పనిచేస్తున్న సాయిని బిక్షపతి గ్రామ సర్పంచ్ ఎన్నికలు జరిగి ఆరు నెలలు గడుస్తున్న, ఇప్పటివరకు సాధారణ గ్రామసభ నిర్వహించలేదని గ్రామసభ గురించి వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు ఎప్పుడు గ్రామపంచాయతీ నిధుల గురించి అడిగిన సమాధానం దాటవేస్తూ, మభ్యపెడుతూ వస్తున్నారని నడికూడ గ్రామపంచాయతీ నల్ల బిల్లులు,ఇంటి పన్నులు,వసూలు చేసిన 4,65,218 రూ.లు తన సొంత ప్రయోజనాలకు వాడుకుంటూ, నడికూడ గ్రామమునకు మంజూరైన బిల్లులు పనిచేయకుండానే నకిలీ బిల్లులు పెట్టి రూ.లు డ్రా చేసుకొని లెక్కలు చెప్పడం లేదని పేర్కొన్నారు. పనిచేయకుండానే డ్రా చేసిన బిల్లుల వివరాలు.. 21.5.2026 రోజున నర్సరీ విత్తనాలపై 45,200.,ఎల్ఈడి లైట్ల పై 1,00556రూ.లు, బతుకమ్మ ఖర్చులపై 1,15,000రూ.లు, ఎలక్ట్రేడ్ నంబర్స్ ఎలక్షన్స్ పై 1,61,450రూ.లు,డీజిల్ బ్లీచింగ్ పౌడర్ పై 2,55,959రూ.లు, బ్లీచింగ్ బ్యాగ్స్ పై 56,759 రూ.లు,పైప్ లైన్ లీకేజీలపై 50,800రూ.లు, సిబ్బంది శాలరీ పై 19,000రూ.లు,డోజర్ వర్క్ పై 72,087రూ.లు,మోటర్ రిపేర్ లపై 1,61,570రూ.లు అని మొత్తం రూ.లు డ్రా చేసి నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ నడికూడ గ్రామ ప్రజలను మోసం చేస్తూ మభ్యపరుస్తున్నారని ఈ బిల్లులపై సంబంధిత అధికారులు చట్టపరమైన ఎంక్వయిరీ చేయించి నిధులను స్వాధీన పరుచుకొని గ్రామపంచాయతీ అభివృద్ధికి కేటాయించి ఇతనిని వెంటనే ఇక్కడి నుండి బదిలీ చేసి కొత్త కార్యదర్శిని నియమించాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రావుల కిషన్,వాంకె రాజు పాల్గొన్నారు.

# హసన్‌పర్తి లో పోలీసుల విస్తృత తనిఖీలు

**– డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం**
**– సీఐ ఆకునూరి మహేందర్**




హసన్‌పర్తి ప్రజాధర్బార్ జూన్ 22:తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సందేశానుసారం సోమవారం హసన్‌పర్తి లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల పరిసర ప్రాంతాల్లో స్థానిక పోలీసులు డాగ్ స్క్వాడ్ (స్నిఫర్ డాగ్స్ ) బృందం సంయుక్తంగా ముమ్మర తనిఖీలు చేపట్టారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి ఇన్స్పెక్టర్ ఆకునూరి మహేందర్ మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని డ్రగ్స్ రవాణా విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు తనిఖీల్లో భాగంగా స్థానిక కిరాణా షాపులు, హోటళ్లు, అనుమానాస్పద ప్రాంతాలు వాహనాలను ప్రత్యేకంగా శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్స్ సహాయంతో క్షుణ్ణంగా పరిశీలించారు, మీ ప్రాంతంలో ఎవరైనా డ్రగ్స్, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను విక్రయించినా, రవాణా చేసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయన్నారు, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినమైన శిక్షలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత,ఎస్ ఐ. రవి,ఎస్ బీ సిరాజ్,పోలీస్ సిబ్బంది డాగ్ స్క్వాడ్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూంపల్లి--లింగంపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

**– డిపో మేనేజర్‌కు వినతిపత్రం**



**సదాశివనగర్, జూన్ 22:(ప్రజాదర్బార్ ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని భూంపల్లి, లింగంపల్లి గ్రామాల వద్ద బస్సులు ఆగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌తో కలిసి మాజీ జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వరరావు సోమవారం కామారెడ్డి డిపో మేనేజర్ దినేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమల్లోకి వచ్చిన తర్వాత కామారెడ్డి--బాన్సువాడ మార్గంలో ఎక్స్‌ప్రెస్ బస్సుల సంఖ్య పెరగడంతో మధ్యలో ఉన్న గ్రామాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం తగ్గిపోయిందని తెలిపారు.

భూంపల్లి, లింగంపల్లి, జనగాం, తుక్కోజివాడ, తిమోజివాడ గ్రామాల ప్రజలు కామారెడ్డి, బాన్సువాడ ప్రాంతాలకు వెళ్లేందుకు ఆర్డినరీ బస్సులను నడపాలని కోరారు. గతంలో ఈ మార్గంలో 10 ఆర్డినరీ బస్సులు నడిచేవని, ప్రస్తుతం కేవలం నాలుగు మాత్రమే నడుస్తుండటంతో గ్రామీణ ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన డిపో మేనేజర్ దినేష్, రాత్రి వేళల్లో ఎక్స్‌ప్రెస్ బస్సులను సంబంధిత గ్రామాల వద్ద ఆపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పగటి సమయంలో ఎక్స్‌ప్రెస్ బస్సులను ఆపడం సాధ్యం కాదని పేర్కొన్నారు. భవిష్యత్తులో కొత్త బస్సులు అందుబాటులోకి వస్తే ఈ మార్గంలో ఆర్డినరీ బస్సుల సౌకర్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డిపో మేనేజర్‌ను కలిసిన వారిలో విట్టల్‌రావు, దత్తురావు, కిషన్‌రావుతో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

**– ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్**



ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 22 (ప్రజాదర్బార్): బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార జైలు శిక్ష విధించినట్లు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ తెలిపారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో 2023 సంవత్సరంలో నమోదైన క్రైం నెం.04/2023, భారతీయ శిక్ష స్మృతి , పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద నమోదైన కేసులో విచారణ పూర్తి చేసి ములుగు ప్రత్యేక పోక్సో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడం జరిగిందన్నారు. నిందితుడు కొరగట్ల సత్యనారాయణ (45), ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రానికి చెందిన వ్యక్తి. బాధితురాలిపై జరిగిన లైంగిక దాడి కేసును విచారించిన ములుగు ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎస్.వి.పి. సూర్య చంద్ర కళ నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తో పాటు రూ.6 వేల జరిమానా విధిస్తూ, బాధితురాలికి రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ఈ కేసు దర్యాప్తులో మొదటి దర్యాప్తు అధికారి, ఎఫ్ఐఆర్ నమోదు చేసిన అప్పటి ఎస్ఐ ఎం. సురేష్, తదుపరి దర్యాప్తు అధికారులు సీఐలు కె. శివప్రసాద్, ఎం. రాజులుకీలక పాత్ర పోషించారు. కోర్టులో కేసు సమర్థవంతంగా నడిపించడంలో కోర్టు మానిటరింగ్ అధికారి డి ఎస్ పి కిషోర్ , కోర్టు లైజనింగ్ అధికారి ఎస్ ఐ నాగరాజు , సీడీఓ సిబ్బంది కానిస్టేబుల్ కె. మౌనిక, పీసీ జె.మంగీలాల్ విశేష కృషి చేశారని జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్‌నాథ్ కేసు దర్యాప్తు అధికారులు, కోర్టు మానిటరింగ్ అధికారి, కోర్టు లైజనింగ్ అధికారి, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేసు విజయవంతమైన తీర్పుకు సహకరించిన పోలీసు సిబ్బందిని అభినందించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల పట్ల ములుగు జిల్లా పోలీసులు అత్యంత కఠినంగా వ్యవహరిస్తారని, బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ పేర్కొన్నారు.

# విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి...

**- సోఫీనగర్ గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు**

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు**



నిర్మల్, జూన్ 22(ప్రజాదర్బార్, ప్రతినిధి) విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజన నాణ్యతను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించేందుకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి బి. వెంకటేశ్వర్లు సోమవారం ఉదయం సోఫీనగర్‌లోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన హాస్టల్ గదులు, వంటశాల, పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, వసతుల విషయంలో రాజీపడకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తనిఖీల్లో భాగంగా అదనపు కలెక్టర్ విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. అనంతరం వారి విద్యాభ్యాసం, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై ముచ్చటించారు. మెనూ ప్రకారం ప్రతిరోజూ రుచికరమైన, పౌష్టికాహారం అందుతున్నదా లేదా అని విద్యార్థులను అడిగి నిర్ధారించుకున్నారు. చదువులో ఏవైనా సందేహాలు ఉన్నా, సమస్యలు ఎదురైనా వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల సంక్షేమం, పాఠశాల అభివృద్ధి విషయంలో ఉపాధ్యాయులు, అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో ప్రిన్సిపాల్ డానియల్, ఎం. ఈ. ఓ పద్మ, ఉపాధ్యాయులు కల్పన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీబీ ముక్త్ భారత్‌లో భాగంగా ఆరోగ్య శిబిరం

**–ఉచిత పరీక్షలు,ఎక్స్‌రే సేవలు అందుబాటులోకి**



తుర్కపల్లి,ప్రజాదర్బార్ జూన్ 22: టీబీ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స పొందితే పూర్తిగా నయం చేయవచ్చని జిల్లా టీబీ సూపర్ వైజర్ శాంతి తెలిపారు.మండలంలోని వాసాలమర్రి గ్రామంలో 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం కింద ఉచిత టీబీ పరీక్షలు,ఎక్స్‌రే శిబిరాన్ని నిర్వహించారు.గ్రామ సర్పంచ్ దొమ్మాట అనురాధ బాబు శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన పెంపొందించడం ద్వారా టీబీ నిర్మూలన లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Tuesday, June, 23, 2026


# మహిళల ఆర్థిక స్వావలంబనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

మహిళా సంఘాలకు అండగా నిలుస్తున్న ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ పంచాయత్ రాజు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ గణసరి ధనసరి అనసూయ సీతక్క నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జూన్ 22 (ప్రజాదర్బార్)
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మహిళ భరోసా కేంద్రాన్ని శంకుస్థాపన చేసిన రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఇందిరా మహిళా శక్తి భవనాన్ని మంత్రి పరిశీలించి, మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలు ఆర్థికంగా బలపడితేకుటుంబాలు, గ్రామాలు, సమాజం అభివృద్ధిచెందుతాయని మంత్రి సీతక్క తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులను ఉద్దేశించి మంత్రి సీతక్క మాట్లాడుతూ నాగర్ కర్నూల్ ఇందిరా శక్తి భవనం ఇంద్ర భవనంలో ఉందని త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభం చేస్తారని, ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. మహిళా సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించు కోవడానికి, శిక్షణా కార్యక్రమాలు చేపట్టడానికి, తమ కార్యకలాపాలను సమర్థవంతంగా కొనసాగించడానికి ప్రత్యేక వేదికలు అవసరమని గుర్తించిన ప్రభుత్వంరాష్ట్రవ్యాప్తంగా మహిళా భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు.. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని పేర్కొన్న మంత్రి, అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేశామని రానున్న రోజుల్లో మహిళలకు ఇచ్చిన హామీ ప్రకారం 2500 రూపాయలను కూడా త్వరలోనే చెల్లించే విధంగా ప్రభుత్వం, చర్యలు తీసుకుంటారని, ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలు ప్రయోజనం పొందుతున్నారని, వారి ప్రయాణ వ్యయం గణనీయంగా తగ్గిందని చెప్పారు. మహిళలు కేవలం రుణాలు తీసుకోవడానికే పరిమితం కాకుండా వాటిని సద్వినియోగం చేసుకొనివ్యాపారవేత్తలుగా ఎదగాలని, ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలను వినియోగించి టిఫిన్ సెంటర్లు, కిరాణా దుకాణాలు, బ్యూటీ పార్లర్లు, కుట్టు కేంద్రాలు, మొబైల్ వ్యాపార వాహనాలు, చిన్న పరిశ్రమలు వంటి స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకోవచ్చని మంత్రి సూచించారు. మహిళా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలనుఅందుబాటులోకి తీసుకువచ్చారని, ఈ అవకాశాన్ని మహిళలుసద్వినియోగం చేసుకోవాలని, మహిళలు సంపాదించే ప్రతి రూపాయి కుటుంబ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేస్తుందని చెప్పారు. ప్రస్తుతం కుట్టు వృత్తికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని మంత్రి తెలిపారు. ఒక బ్లౌజ్ కుట్టించడానికి రూ.300 నుంచి రూ.500 వరకు చెల్లిస్తున్న పరిస్థితి ఉందని, కుట్టు శిక్షణ పొందిన మహిళలు ఇంటి వద్ద నుంచే ఆదాయంపొందగలరని, శిక్షణ పొందిన మహిళలకు వివిధ సంక్షేమ శాఖల ద్వారా కుట్టు మిషన్లు అందించే అవకాశాలు ఉన్నాయని మంత్రి వివరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలకు



ప్రత్యేక పథకాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలుకల్పిస్తున్నామని, ప్రభుత్వ శాఖలన్నీసమన్వయంతో పనిచేస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నాయని, మహిళా సంఘాల సభ్యులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను అత్యంత క్రమశిక్షణతో తిరిగి చెల్లిస్తున్నారని మంత్రి ప్రశంసించారు. నాగర్ కర్నూలు జిల్లాలో 98 శాతం చెల్లించారని మంత్రి ఈ సందర్భంగా మహిళలనుఅభినందించారు. పెద్ద పెద్ద వ్యాపారవేత్తలు, కోటీశ్వరులు బ్యాంకు రుణాలను ఎగవేసే సందర్భాలు కనిపిస్తాయని, కానీ మహిళా సంఘాల సభ్యులు మాత్రం నిజాయితీగా రుణాలు చెల్లిస్తున్నారని తెలిపారుమహిళలు ఆర్థికంగా,సామాజికంగా, విద్యాపరంగా మరింత ముందుకు రావాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మహిళా సంఘాల బలోపేతం ద్వారానే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత పటిష్ఠమవుతుందని తెలిపారు..మహిళలు బస్సులతో నెలకు 70 వేల ఆదాయం సమకూరుతున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల ద్వారానే వరి కొనుగోలు చేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 171 కోట్ల రూపాయల కమిషన్ మహిళా సంఘాలకు వచ్చిందని, నాగర్కర్నూల్ జిల్లాలో ఒక కోటి 30 లక్షల రూపాయల కమిషన్ మహిళా సంఘాలకు వరి కొనుగోలు ద్వారా వచ్చినట్లు, రానున్న రోజుల్లో గిడ్డంగుల నిర్మాణంతో మహిళలు వరి కొనుగోలు చేసి భద్రపరిచే బాధ్యతను కూడా మహిళలకు అప్పగించడం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగావెల్లడించారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలో మహిళల కోసం అత్యాధునికసౌకర్యాలతో కూడిన భవనాలు నిర్మించడం
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిమహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే మహత్తర సంకల్పంతో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలు, వ్యాపారాభివృద్ధికి అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తూ మహిళల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకువస్తున్నారని అన్నారు. జిల్లాలోనే తొలిసారిగా ఇందిరా మహిళా శక్తి పూర్తిచేసి తీసుకురావడం గర్వకారణమని, మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అత్యంత నాణ్యతా ప్రమాణాలతో, వైభవంగా భవన నిర్మాణాన్ని పూర్తి చేసిన కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.
అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం, రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు ప్రజా ప్రభుత్వ నినాదమైన ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం లక్ష్య సాధనలో మహిళల అభివృద్ధి కీలక పాత్ర పోషిస్తోందని ఎమ్మెల్యే అన్నారు ముఖ్యంగా గ్రామీణ మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆదాయ వనరులను పెంచుకోవాలని, నల్లమల ప్రాంత ప్రత్యేకతను ప్రతిబింబించే విధంగా "నల్లమల బ్రాండ్" పేరుతో మహిళలు తయారు చేసే మిర్చి ఇతర ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకురావాలని సూచించారు.
మహిళలు సంప్రదాయ ఆహార పదార్థాలు, స్థానిక ప్రత్యేక వంటకాలతో రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులు, మాల్స్‌లో ఫుడ్ అవుట్‌లెట్లు నిర్వహించి మంచి ఆదాయంపొందవచ్చని తెలిపారు. ప్రత్యేకంగా రాగి ముద్ద, నాటుకోడి కూర, జొన్న రొట్టెలు, చేపల పులుసు వంటి తెలంగాణ సంప్రదాయ వంటకాలకు ప్రస్తుతం విస్తృత ఆదరణ లభిస్తోందని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గిడ్డంగుల నిర్మాణం, వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటులో మహిళా సంఘాలు భాగస్వాములు కావాలని సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో విస్తారంగా పత్తి సాగు జరుగుతున్న నేపథ్యంలో మహిళలు జిన్నింగ్ మిల్లుల స్థాపనపై దృష్టి సారిస్తే ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు మహిళల ఆర్థిక స్వావలంబన మరింత బలపడుతుందన్నారు. జిల్లాలోని అన్ని మహిళా సంఘాల భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి మహిళలు చొరవ చూపాలని కోరిన ఎమ్మెల్యే, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుచ్చుకుళ్ళ దామోదర్ రెడ్డి, అదనపు కలెక్టరు దేవ సహాయం, అమరేందర్ నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు అరుణ, సత్యారెడ్డి, ఇందిర, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు సంబంధిత శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థిని సత్కారం



తాండూర్ (బెల్లంపల్లి), జూన్ 22 (ప్రజాదర్బార్) : తాండూర్ మండలంలోని అచలాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి చీర్ల హరిచరణ్ మహబూబాద్ ట్రిబుల్ ఐటీ లో మూడవ దశ ప్రవేశాలలో అచలాపూర్ ప్రభుత్వ పాఠశాల నుండి తాండూర్ మండల స్థాయిలో రెండవ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల ఏఏపిసి చైర్మన్ చిలుకమ్మ, సర్పంచ్ మారిశెట్టి స్రవంతి శ్రీనివాస్, ఉపసర్పంచ్ గట్టు సంతోష్, గ్రామ పెద్దలు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని సన్మానించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.

# టూ టౌన్ ఎస్ ఐ బాధ్యతలు స్వీకరించిన తిరుపతి.




బెల్లంపల్లి టౌన్, జూన్ 22 (ప్రజాదర్బార్) బెల్లంపల్లి పట్టణ టూ టౌన్ నూతన ఎస్ఐ గా సీహెచ్. తిరుపతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా మంచిర్యాల పట్టణ ఎస్ఐ గా పనిచేస్తూ బెల్లంపల్లి పట్టణ టూటౌన్ కు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎస్సై గా పనిచేస్తున్న కిరణ్ కుమార్ స్పెషల్ బ్రాంచ్ కమిషనరేట్ కు బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన తిరుపతి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై, మత్తు పదార్థాలు వినియోగించే వారు, విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా పోలీసు స్టేషన్ లో సంప్రదించాలన్నారు.

# బిఆర్ఎస్ సవాల్‌కు కాంగ్రెస్ సై

**– బహిరంగ చర్చలకు సిద్ధమన్న కాంగ్రెస్ నేతలు**
**– మంత్రి పై అసత్య ప్రచారాలు మానుకోవాలని హెచ్చరిక**
**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్**

ములుగు, జూన్ 22(ప్రజాదర్బార్): ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద బీఆర్ఎస్ పార్టీ విసిరిన సవాళ్లను స్వీకరిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగా కళ్యాణి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చర్చలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్, మాజీ రెడ్కో చైర్మన్ గుంటూరు సతీష్ రెడ్డి విసిరిన సవాల్ మేరకు కాంగ్రెస్ నాయకులు మేడారం గద్దెల వద్దకు చేరుకున్నప్పటికీ బీఆర్ఎస్ నాయకులు హాజరుకాలేదని తెలిపారు. అనంతరం ములుగులో బహిరంగ చర్చలకు రావాలని మరోసారి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి సవాల్ విసిరారని, ఆ సవాల్‌ను కూడా స్వీకరించి గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నప్పటికీ బీఆర్ఎస్ నేతలు చర్చలకు రాకుండా



తప్పించుకున్నారని విమర్శించారు. ప్రజల ముందు వాస్తవాలు చెప్పే ధైర్యం లేకనే బీఆర్ఎస్ నాయకులు చర్చలకు దూరంగా ఉన్నారని ఆరోపించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం, నిరాధార ఆరోపణలు చేయడం మానుకుని ఆధారాలతో చర్చలకు రావాలని సవాల్ విసిరారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ములుగు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి
శూన్యమని, నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సంఖ్య, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల వివరాలు, సంక్షేమ పథకాల అమలు గురించి తాము ప్రజల ముందు వివరించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ములుగు అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి దనసరి అనసూయ సీతక్కపై అనవసర ఆరోపణలు చేయడం మానుకోవాలని, ప్రజలను తప్పుదారి పట్టించే రాజకీయాలు చేయవద్దని బీఆర్ఎస్ నాయకులకు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల తీర్పును గౌరవిస్తూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు, కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బుక్స్ బ్యాగులు పంపిణీ .



దండేపల్లి, జూన్ 22(ప్రజా దర్బార్) : దండేపల్లి మండలంలోని ముత్యంపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ కుడిమేత తిరుపతి, ఉపసర్పంచ్ ఎండి .ఫయాజ్ బుక్స్, బ్యాగులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను బోధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంల గ్రామస్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రీ-ప్రైమరీ పాఠశాలలో చిన్నారులకు నాణ్యమైన విద్య






నిజాంసాగర్ (జుక్కల్) జూన్ 22, ప్రజాదర్బార్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రీ-ప్రైమరీ పాఠశాలలో చిన్నారులకు నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని బాన్స్ వాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రారంభోత్సవానికి ఆర్డీవో, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రీ-ప్రైమరీ తరగతులను ఆర్డీవో, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తర్వాత తరగతి గదులను సందర్శించి చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడారు. అనంతరం స్థానిక పురోహితులు సంజీవ్ పంతులు ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆర్డీవో, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొని చిన్నారులకు పలక పై అక్షరాలు దిద్దించారు. ఆర్డీవో రవీందర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులకు బాల్యదశ నుంచే నాణ్యమైన విద్య అందించడం ద్వారా వారి భవిష్యత్తు బాగుంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం నియమించిన ఉపాధ్యాయులు ఉంటారని, విద్యార్థులకు చక్కని విద్యా బోధన అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలతో కూడిన విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామాలలో నిరక్షరాస్యత నిర్మూలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు దుస్తులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సాయిభుజంగరావు, ఎంపీడీఓ దంతాల శివకృష్ణ, ఎంఈఓ తిరుపతిరెడ్డి, హెచ్‌ఎంలు వెంకట్ రాంరెడ్డి, లాల్ సింగ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా పండరి, గ్రామ సర్పంచ్ సంకు లక్ష్మయ్య, ఉపసర్పంచ్ రవీందర్, నాయకులు మంద బాల్ రాం, బంగ్లా ప్రవీన్, అంజయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### ఫోన్ల ముచ్చట మాకొద్దు..

# పొలాల్లోకి 'యూరియా' పంపండి!

**యాప్ విధానం రద్దు చేయాలంటూ జాతీయ రహదారిపై 'రాస్తారోకో'-గంటల తరబడి నిలిచిన వాహనాలు.. పోలీసుల హామీతో సర్దుమణిగిన ఉద్రిక్తత**



రామారెడ్డి, 22 జూన్, ( ప్రజాధర్బార్ ) :వానకాలం సీజన్ మొదలైందో లేదో అప్పుడే అన్న దాతలకు 'యూరియా' కష్టాలు మొదలయ్యాయి. ఒకవైపు ఆకాశం వైపు చూస్తూ, కష్టపడి సాగు చేసుకుంటున్న రైతులకు ప్రభుత్వం కొత్తగా తీసు కొచ్చిన ఆన్‌లైన్ యాప్ విధానం శాపంగా మారిం ది. తమకు స్మార్ట్‌ఫోన్లు వాడటం రాదని, సర్వర్లు పని చేయడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే యాప్ విధానాన్ని రద్దు చేసి,పాత పద్ధతిలోనే సొసైటీల ద్వారా యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ రామారెడ్డి మండలం, ఉప్పలవాయిలో శనివారం రైతులు భారీ ఎత్తున రోడ్డెక్కారు.యాప్ తిప్పలు.. అన్నదాతల ఆక్రందనలు ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన మొబై ల్ యాప్ బుకింగ్ విధానంపై రైతాంగం తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేస్తోంది. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు..సర్వర్ డౌన్ – నో స్టాక్: యాప్ లో లాగిన్ అవ్వడమే గగనంగా మారిందని, ఒకవేళ ఓపెన్ అయినా క్షణాల్లో 'నో స్టాక్' (స్టాక్ అయిపోయింది) అని చూపిస్తోందని రైతు లు ఆవేదన వ్యక్తం చేశారు.?డిజిటల్ కష్టాలు... చదువుకోని వృద్ధ రైతులు, గిరిజన తండాల రైతు లకు అసలు ఈ యాప్ ఎలా వాడా లో తెలియక దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.¬ రైతుల ఆవేద న...మాకు స్మార్ట్ ఫోన్లు లేవు.. ఒకవేళ పక్కోళ్ల ఫోన్ తెచ్చుకున్నా అందులో యాప్ నడవడం లేదు. గంటల తరబడి లైన్లలో నిలబ డినా లాభం లేకుం డా పోతోంది. పాత పద్ధతిలోనే మా పాస్‌బుక్కులు చూసి యూరియా బస్తాలు ఇవ్వాలి" అని రైతులు డిమాండ్ చేశారు. స్తంభించిన జాతీయ రహదారి! యూరియా కొరత, యాప్ తిప్పలపై విసిగిపోయిన ఉప్పలవాయి, పరిసర గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి జాతీయ రహదారిపై బైఠా యించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టు న నినాదాలు చేశారు. దీంతో హైవేపై ఇరువైపు లా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయా యి. సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారుల హామీ.. శాంతించి న రైతాంగం రాస్తారోకో సమా చారం అందుకున్న స్థానిక పోలీసు లు, వ్యవసాయ శాఖ అధికారు లు వెంటనే ఘట నా స్థలానికి చేరుకున్నారు. రోడ్డుపై బైఠాయించిన రైతులతో చర్చలు జరిపారు. ఉన్న తాధికారుల దృష్టికి తీసుకెళ్లి యూరియా కొరత లేకుండా చూస్తామని, సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు తమ నిరసన ను విరమించారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.
హెచ్చరించిన రైతులు..తమ సమస్యను తక్షణ మే పరిష్కరించి, ఈ యాప్ విధానాన్ని పూర్తిగా ఎత్తి వేయక పోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని రైతన్నలు హెచ్చరిం చారు. ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ సొసైటీ డైరెక్టర్ నారాయణ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ ఆలపర్వారెడ్డి, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తు లు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# భూ మాఫియా బెదిరింపులు భరించలేకపోతున్నా..!


**- న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యం:బిల్డర్ రాజశేఖర్ రెడ్డి**

**- స్థానిక ప్రజాప్రతినిధి,కొందరు పోలీసు అధికారులు**

**- వేధింపులపై సంచలన ఆరోపణలు - సికిందర్‌గూడ భూ వివాదంపై సమగ్ర విచారణకు డిమాండ్**



**గండిపేట్,జూన్ 22(ప్రజాదర్బార్)**రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బండ్లగూడ జాగిర్ డివిజన్ పరిధిలో మరో భూ వివాదం తెరపైకి వచ్చింది. సికిందర్‌గూడలో తాను చట్టబద్ధంగా కొనుగోలు చేసిన స్థలంలో నిర్మాణాలు చేపడుతుండగా స్థానిక ప్రజాప్రతినిధి మాజీ వార్డు సభ్యుడు నాగుల నరేందర్,కొందరు పోలీసు అధికారులు, జీహెచ్ఎంసీ సిబ్బంది తనను వేధింపులకు గురిచేస్తున్నారని ఎమ్మార్ డెవలపర్స్,బిల్డర్ రాజశేఖర్ రెడ్డి ఆరోపించారు.సోమవారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...జాగిర్ లోని కిందర్‌గూడ సర్వే నంబర్ 1/పీ పరిధిలోని ప్లాట్ నంబర్లు 40,41లో ఉన్న 400 గజాల స్థలాన్ని 2025లో చట్టబద్ధ పత్రాలతో కొనుగోలు చేసినట్లు తెలిపారు.కొనుగోలు సమయంలో ఓ పోలీసు అధికారికి సుమారు రూ.18 లక్షల రూపాయలను కూడా ముట్ట చెప్పానని చెప్పుకొచ్చారు.స్థలం కొనుగోలుకు ముందు న్యాయ నిపుణుల ద్వారా పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి, అనంతరం జీహెచ్ఎంసీ నుంచి అనుమతులు పొంది జీ ప్లస్ వన్ భవన నిర్మాణం ప్రారంభించినట్లు చెప్పారు.అయితే నిర్మాణ పనులు ప్రారంభమైన తర్వాత కొందరు వ్యక్తులు ఫోర్జరీ పత్రాల పేరుతో వివాదాలు సృష్టిస్తూ ఒత్తిళు తెస్తున్నారని ఆరోపించారు.సమస్య పరిష్కారం పేరుతో భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసినట్లు కూడా పేర్కొన్నారు.అన్ని అనుమతులు ఉన్నప్పటికీ వివిధ శాఖల పేర్లు చెబుతూ నిర్మాణాలను అడ్డుకోవడం వెనుక పెద్ద కుట్ర ఉందని ఆయన ఆరోపించారు.మానసికంగా కుంగిపోయానిరంతర వేధింపులు,ఒత్తిళ్ల కారణంగా తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నానని బిల్డర్ రాజశేఖర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.అప్పులు చేసి నిర్మాణ రంగంలో కొనసాగుతున్న తనలాంటి వ్యక్తిని లక్ష్యంగా చేసుకోవడం బాధాకరమన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఆత్మహత్యే శరణ్యమవుతుందని వ్యాఖ్యానించారు.నాగుల నరేందర్ భూ వ్యవహారాలపై విచారణ జరపాలి..ఈ సందర్భంగా



మాజీ వార్డు సభ్యుడు నాగుల నరేందర్‌పై కూడా రాజశేఖర్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు.సికిందర్‌గూడ ప్రాంతంలో భూ వివాదాలు, ఆక్రమణల వెనుక ఆయన పాత్రపై సమగ్ర విచారణ జరపాలని ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను కోరారు.భూమి యాజమాన్యంపై తన వాదన ఇదేసికిందర్‌గూడ సర్వే నంబర్ 1/పీ పరిధిలోని భూమి యాజమాన్యానికి సంబంధించి కోర్టు తీర్పులు, రెవెన్యూ రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు తన వద్ద ఉన్నాయని రాజశేఖర్ రెడ్డి తెలిపారు.కోర్టు ఆదేశాల మేరకు సంబంధిత భూమి అసలు యజమానులకు తిరిగి అప్పగించబడిందని, అనంతరం ఆ స్థలాన్ని తాను చట్టబద్ధంగా కొనుగోలు చేసినట్లు వివరించారు.భూ వివాదానికి సంబంధించిన అన్ని అంశాలపై ఉన్నతస్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని,తనకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.సికిందర్‌గూడ భూ వివాదంపై విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిల్డర్ రాజశేఖర్ రెడ్డి

## పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ



**మునగాల, జూన్ 22(ప్రజాదర్బార్)**మండల పరిధిలోని జగన్నాధపురం ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వము అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకముల పంపిణీ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ యమన లింగరాజు ఉపసర్పంచ్ మద్దనాల మల్లికార్జున్ మాజీ సర్పంచి వీరబోయిన వెంకన్న మరియు వార్డు నెంబర్లు ఇతర ప్రజాప్రతినిధులు పాఠశాల హెచ్ఎంఎం సతీష్ కుమార్ ఉపాధ్యాయులు వి భరత్ బాబు లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు వి భరత్ బాబు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య, ఇంగ్లీష్ మీడియంలో బోధన గావించబడుతుందని, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిల్లల విద్యార్థుల సంఖ్యను నమోదును పెంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం గావించవచ్చునని, తెలిపారు.

## మునిపల్లి మోడల్ స్కూల్లో ఇంగ్లీష్ పోస్టులకు దరఖాస్తులు

**మునిపల్లి, జూలై 22, ( ప్రజాదర్బార్ )** మునిపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఇంగ్లీషు బోధించడానికి అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని ప్రిన్సిపాల్ మల్లికా సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ, బీకాం ఇంగ్లీష్, ఎంఏ ఇంగ్లీష్ , విద్య అర్హతలు ఉండి ఎంపికైన అభ్యర్థులు ఆరో తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు ఇంగ్లీష్ బోధించాలి ఈ పోస్టులు పూర్తిగా తాత్కాలిక ప్రతిపాదికన ఎంపిక చేస్తున్నామని అన్నారు. ఆసక్తికర అర్హతలు ఉన్న అభ్యర్థులు నేరుగా ప్రిన్సిపాల్ కి సంప్రదించగలరని తెలిపారు.

# పోలీసు నైపుణ్యాల ప్రదర్శనకు డ్యూటీ మీట్ ఉత్తమ వేదిక

**-- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**- జిల్లా స్థాయి 3వ పోలీస్ డ్యూటీ మీట్**

**-2026 ప్రారంభించిన జిల్లా ఎస్పీ**









**జగిత్యాల ప్రతినిధి జూన్ 22 (ప్రజా దర్బార్)** పోలీస్ అధికారులు, సిబ్బంది విధుల్లో మరింత సమర్థవంతంగా రాణించాలంటే వృత్తి నైపుణ్యం అత్యంత అవసరమని, నేర దర్యాప్తు, శాస్త్రీయ ఆధారాల సేకరణ, కేసుల ఛేదన, ప్రజా భద్రత పరిరక్షణ వంటి అంశాల్లో నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహిస్తున్న జిల్లా 3వ పోలీస్ డ్యూటీ మీట్--2026 కార్యక్రమాన్ని ఎస్పీ అదనపు ఎస్పి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు సిబ్బందిలో వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు, ఆధునిక దర్యాప్తు పద్ధతులు, ఫోరెన్సిక్ సాంకేతికతలు, నేర పరిశోధనలో అనుసరించాల్సిన ఉత్తమ విధానాలపై అవగాహన పెంపొందించేందుకు డ్యూటీ మీట్ ఒక గొప్ప వేదికగా నిలుస్తుందని అన్నారు.పోలీసు శాఖలో ప్రతి అధికారి, సిబ్బంది చట్టాలపై సంపూర్ణ అవగాహనతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. నేరస్థులను శాస్త్రీయ ఆధారాలతో న్యాయస్థానంలో దోషులుగా నిరూపించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. పోలీస్ డ్యూటీ మీట్ ద్వారా పోలీసు అదికారులు,సిబ్బంది తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు, అనుభవాలను పంచుకోవడానికి, వినూత్న ఆలోచనలను పరస్పరం మార్పిడి చేసుకునేందుకు చక్కటి వేదిక అని అన్నారు.ఈ డ్యూటీ మీట్‌లో కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్‌ప్రింట్స్, బాంబ్ డిస్పోజల్, , డాగ్ స్క్వాడ్ ట్రాకింగ్, ఎక్స్‌ప్లోజివ్స్, యాంటీ-సబోటేజ్ చెకింగ్, మరియు కంప్యూటర్ అవగాహన, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందని అదేవిధంగా జాతీయ స్థాయిలో నిర్వహించే పోలీస్ డ్యూటీ మీట్‌లో విజేతలకు విశేష గుర్తింపు లభిస్తుందని, రాష్ట్రాలు మరియు ఇతర ప్రాంతాల పోలీసు అధికారుల మధ్య సమన్వయం, సహకారం, వృత్తిపరమైన అనుభవాల మార్పిడి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, ఐపీఎస్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రాములు, ఇన్‌స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, సుధాకర్ ,కరుణాకర్,రవి,లక్ష్మీనారాయణ,కిరణ్ కుమార్,వేణు,ఎస్. ఐ లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**- పలు గ్రామాల్లో సిసి రోడ్లకు శంకుస్థాపన**

**- రాజపురం అంతటా చేపట్టనున్న సిమెంట్ రోడ్ల నిర్మాణం - కాంగ్రెస్ తోనే అభివృద్ధి అంటున్న ఎమ్మెల్యే జారే**





**అన్నపురెడ్డిపల్లి, జూన్ 22 (ప్రజాదర్బార్ ):**-అన్నపురెడ్డిపల్లి,మండల పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులుకు అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ శంఖు స్థాపన చేశారు.రాజపురం గ్రామంలో వెంకటరామిరెడ్డి ఇంటి దగ్గర కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా జారే ఆదినారాయణ మాట్లాడుతూ....రాజపురం గ్రామానికి ఒక కోటి 22 లక్షలు నిధులు ఇచ్చి గ్రామం అంత సిమెంట్ రోడ్లు మాయం చేయడం జరిగింది అని అన్నారు.అన్నపురెడ్డిపల్లి మండలంలో ప్రతి గ్రామంలో ప్రతిమండలంలో కార్యకర్తలు అభివృద్ధి పనులు ప్రచారం చేయాలని నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి యల్‌ఓసిలు 4 కోట్లు 50 లక్షలు మంజూరు చేయించి ఇవ్వడం జరిగింది అని పది సంవత్సరాల్లో నియోజకవర్గంలో వందల కోట్లు రూపాయలు పనులు చేయడ చాలా సంతోషంగా వుందని అన్నారు.విద్య,వైద్యం కోసం ఎంతో శ్రమిస్తునన్ను అని అన్నపురెడ్డిపల్లి మండలంలో దశాబ్దాలు కాలం నుండి పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో వాటిని చూసి ప్రహరీలులు మంజూరు చేయడం జరిగింది అని అదేవిధంగా సిమెంట్ రోడ్లు,పాఠశాల మరమ్మతులు కోసం నిధులు మంజూరు చేయడం జరిగింది అని అన్నారు.ఎంతో మంది పేద వారి వైద్యం కోసం నాడు ఏ శాసన సభ్యులు కూడా పట్టించుకోలేదు అని నేడు స్వయంగా హైదరాబాద్ లో వున్న కార్పోరేట్ హాస్పటల్ లో వైద్యం చేయించుకుంటున్న వారి దగ్గరకు వెళ్ళి యల్‌ఓసి చెక్కులు ఇచ్చి ఎంతో మంది ప్రాణాలు కాపాడటం జరుగుతుంది అని అన్నారు. మండలంలో ఈ నెల 25 వ తేదీ నుండి సర్ ప్రక్రియ జరుగుతుంది అని బియల్‌ఓలు గ్రామాల్లో పర్యటించి ఓటు వివరాలు సేకరిస్తారు అని వారితో పాటు బియల్‌ఎలు వుండి ఓటు చోరీ జరగకుండా చూడాలని చూసించారు.కొత్త ఓటు అవకాశం ఉన్న వారికి కాంగ్రెస్ కార్యకర్తలు ఓటు హక్కు వచ్చే విధంగా చూడ్డలని చూసించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీల,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పర్స వెంకట్, మరకాల లక్ష్మారెడ్డి,భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి, దుబాకుల రాము,గణపతి రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల నరేష్,రమణ,పుచ్చకాయల వెంకటరెడ్డి,సుధాకర్,జమలయ్య, గాఫర్, బాజీ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**- దౌల్తాబాద్ లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు స్థల పరిశీలన**



**దౌల్తాబాద్ జూన్ 22 (ప్రజాదర్బార్) :**గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యా అవకాశాలను బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో ప్రతిపాదిత తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దౌల్తాబాద్‌లో సుమారు రూ.24 కోట్ల వ్యయంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరైందని తెలిపారు. అత్యాధునిక అంతర్జాతీయ ప్రమాణా లతో, విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులతో ఈ విద్యాసంస్థను నిర్మించనున్నట్లు చెప్పారు. ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు సెమీ రెసిడెన్షియల్ విధానంలో విద్య అందించేలా పాఠశాలను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా నగరాల్లోని విద్యార్థులతో సమానంగా నాణ్యమైన విద్యను అభ్యసించే అవకాశాలు కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు. పాఠశాలలో స్మార్ట్ తరగతి గదులు, సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్‌లు, డిజిటల్ లైబ్రరీ, క్రీడా మైదానాలు, విద్యార్థుల వసతి సదుపాయాలు వంటి ఆధునిక వసతులు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ పాఠశాల ఏర్పాటుతో దౌల్తాబాద్ మండలంతో పాటు పరిసర గ్రామాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. స్థల పరిశీలన కార్యక్రమంలో ఎడ్యుకేషన్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రామస్వామి, మండల విద్యాధికారి గజ్జల కనకరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు, స్థానిక సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ-రమేష్, బండారు లాలూ, బొక్కల నాగరాజు, రాయపోల్ మండల అధ్యక్షుడు తప్పెట సుధాకర్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, ఉపసర్పంచ్ ఆది బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి జనగామ మల్లారెడ్డి, బాల్‌శేఖర్ రెడ్డి, బోర్రోల్ల స్వామి, పంజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా మాఫియాలకు అధికారుల అండదండలా?

**- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆపాలి!**

**- అనుమతులు లేని ఆలివ్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను వెంటనే సీజ్ చేయాలి - పుల్లూరి సింహాద్రిూణాఖ జిల్లా అధ్యక్షుడు**


**సూర్యాపేట, ప్రజాదర్బార్ ప్రతినిధి:** జిల్లా పరిధిలోని ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆలివ్ ఇంటర్నేషనల్ స్కూల్‌పై వెంటనే చర్యలు తీసుకోని పాఠశాలను సీజ్ చేయాలని, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో పి.డి.ఎస్.యు ఆధ్వరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ హరి సింగ్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఒక విద్యాసంస్థ బహిరంగంగా కార్యకలాపాలు నిర్వహిస్తూ వందలాది మంది విద్యార్థులను చేర్చుకుంటున్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం, ఉదాసీన వైఖరి కారణంగానే జిల్లాలో విద్యా మాఫియాలు రెచ్చిపోతూ తల్లిదండ్రులను దోచుకుంటున్నాయని ఆరోపించారు.కనీస ప్రమాణాలు, సరైన భవన భద్రత, అర్హత కలిగిన ఉపాధ్యాయులు లేకుండానే ఆకర్షణీయ ప్రకటనలతో అడ్మిషన్లు చేపట్టి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేయడం బహిరంగ విద్యా దోపిడీ కాదా అని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి విద్యను వ్యాపార వస్తువుగా మార్చిన యాజమాన్యాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు.

అక్రమంగా నడుస్తున్న ఈ పాఠశాలపై ఇప్పటి వరకు చర్యలు లేకపోవడం వెనుక ఎవరి అండదండలు ఉన్నాయో ప్రజలకు సమాధానం చెప్పాలని అధికారులను ప్రశ్నించారు. అనుమతులు లేని విద్యాసంస్థలు కొనసాగుతుంటే విద్యాశాఖ తన బాధ్యతలను నిర్వర్తిస్తున్నట్లా? లేక విద్యా మాఫియాల ఒత్తిళ్లకు తలొగ్గిందా? అని నిలదీశారు.జిల్లా కలెక్టర్ తక్షణమే ప్రత్యేక విచారణ కమిటీని నియమించి ఆలివ్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు సంబంధించిన అన్ని అనుమతులు, భవన భద్రత, ఫీజుల వసూళ్లు,

విద్యా ప్రమాణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. అక్రమాలు నిర్ధారణ అయితే వెంటనే పాఠశాలను సీజ్ చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే విద్యా మాఫియాలను, వారికి అండగా నిలిచే అధికారులను పి.డి.ఎస్.యు ఉపేక్షించదని హెచ్చరించారు. అధికారులు స్పందించకపోతే జిల్లా వ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టి అక్రమ విద్యాసంస్థల మూసివేత వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు ప్రవీణ్, రవి, సాయి మహేష్ ,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ట్రాక్‌ల పక్కన ఉన్న నాలాల పూడికతీతకు వినతి

**అల్వాల్, జూన్ 22 (ప్రజాదర్బార్):** బొల్లారం స్టేషన్ నుంచి బొల్లారం బజార్ మీదుగా అల్వాల్ స్టేషన్ వరకు రైల్వే ట్రాక్‌లకు ఇరువైపులా ఉన్న ఓపెన్ నాలాల్లో పూడికతీత పనులు చేపట్టాలని మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కోరారు. సోమవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. నాలాలు పూడిక, చెత్తాచెదారం, కలుపు మొక్కలతో నిండిపోవడంతో వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోందని, దీంతో వర్షాకాలంలో నీటిమునిగే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రేమ్‌నగర్, సాయినగర్, కొత్తబస్తీ, బర్టన్‌గూడ, తుర్కపల్లి, సత్యం కాలనీ, సుందరం కాలనీ, పంచవటి ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే పూడికతీత పనులు చేపట్టాలని కోరారు.




# ఎస్సీ విద్యార్థుల ప్రవేశాలకు లక్కీ డ్రా

**-బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 36 మంది ఎంపిక**

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్,జూన్ 22:** యాదాద్రి భువనగిరి జిల్లాలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 1వ తరగతి ఇంగ్లీష్ మీడియం డే స్కాలర్ సీట్లకు లక్కీ డ్రా నిర్వహించారు.రాయగిరిలోని కలెక్టరేట్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ భాస్కరరావు ఛాంబర్‌లో తల్లిదండ్రుల సమక్షంలో డ్రా నిర్వహించి 36 మంది విద్యార్థులను ఎంపిక చేశారు.అదనంగా 4 మందిని వెయిటింగ్ లిస్టులో చేర్చారు.ఎస్సీ విద్యార్థులకు కేటాయించిన 60 సీట్లకు గాను 69 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమంలో ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారులు జి.సురేష్, సుమంత్,యం.జ్యోతిర్మయి, సిబ్బంది పాల్గొన్నారు.



Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2 10 27/1, Main Road, Uppal, Hyderbad 39, Published From H.No.2 10 27/1, Main Road, Uppal, Hyderabad 39
Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040 27201814, Cell: 9440391525, E mail :prajadarbar94@gmail.com